


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం , 26 ఆగస్టు 2025

పేజీలు 16




## ముఖ్యమంత్రిపై నమ్మకంతో

# జిల్లాకు పరిశ్రమలు

**కలెక్టరేట్ రెవెన్యూ భవన్ లో జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశం...**

**జిల్లా ఇంచార్జీ మంత్రి టీజీ భారత్ అధ్యక్షతన సమావేశం...**

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్...

సమావేశంలో మొదటగా ఇంచార్జి మంత్రి టీజీ భారత్ మాట్లాడుతూ డ్రిప్ ఇరిగేషన్ అమలులో రాష్ట్రం మొదట స్తానం... దేశంలో జిల్లా రెండో స్థానం..100 రోజుల్లో హంద్రీనీవా పనులు పూర్తి చేశాం. సంక్షేమం అభివృద్ధికి బాటలు వేస్తున్నామని రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.ముఖ్యమంత్రి చంద్రబాబుపై పారిశ్రామిక వ్యక్తులు నమ్మకంతో వస్తున్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయటానికి చంద్రబాబు కృషి చేస్తున్నారు.పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించటానికి చర్యలు తీసుకుంటున్నాం.పేరూరు ప్రాజెక్టుకు సాగునీరు అందించే పనులు ప్రారంభించండి. అన్నారు.

మిగతా 3లో



## గైనిక్ లో గర్భవతులకు అవమానం!

- **పేదవారు ప్రసవానికి వస్తే సూటి పోటీ మాటలతో వేధింపులు**
- **ఆ నర్సింగ్ సిబ్బందికి అండగా పలువురు వైద్యులు**
- **ఇబ్బందిగా కొందరు సెక్యూరిటి సిబ్బంది వ్యవహారం**
- **ఆ వైద్యులను, నర్సులను మందలింపులో మౌనం**
- **జిల్లా కలెక్టర్ అటువైపు కాస్త చూడండి..**

అనంతపురం, మేజర్ న్యూస్ :

నిండు గర్భిణీ నిజమైన దైవం. ప్రసవం అనంతరం ఆమెకు ఆది మరో జన్మ. సమాజంలో స్త్రీలకు ఎంత గౌరవం ఉంది. అందులోనూ ఇలాంటి మాతృమూర్తులకు నిజంగా ఈ దేశంలోని ప్రతి ఒక్కరూ సెల్యూట్ చేస్తారు. జన్మకు ప్రతి జన్మనిచ్చే అంతటి శ్రీమూర్తులను అందులోనూ నిండు గర్భిణీలకు అడుగడుగునా ధర్మాస్పత్రిలో ప్రసవానికి వెళ్తే అవమానం జరుగుతుందని చెప్పడానికే కాస్త

మిగతా 3లో



నేటి దినపత్రిక సూర్యకు స్పందన

### పెన్నహొబిలంలో

## రూ.40కి తగిన టెంకాయ ధర

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహొబిలం శ్రీ లక్ష్మీనరసిం హస్వామి భక్తులు స్వామికి సమర్పించే టెంకాయ ధర రూ.40కు విక్రయించేలా ఆలయ అధికారి సాకే రమేష్ బాబు సోమవారం చర్యలు తీసుకున్నారు. ఈవో సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకుటెండర్దారు రూ.40కే టెంకాయలు అమ్మేలా ఆలయ సిబ్బంది గట్టి నిఘా ఉంచారు. టెండర్దారు గతంలో ఒక్కొక్క టెంకాయ రూ.60 కి విక్రయించడంతో భక్తుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతోఆగస్టు 17వ తేదీ పెన్నహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి భక్తులకు కుచ్చుటోపి అనే కథనం నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమైంది. వార్తకు స్పందించిన ఈవో సాకే రమేష్ బాబు ఒక్కొక్క టెంకాయ ధర రూ 40 కి మాత్రమే విక్రయించాలనిగుత్తేదారుకు హెచ్చరించారు. టెంకాయ ధర సూచిస్తూ ప్రధాన కౌంటర్ల వద్ద పోస్టర్లను అతికించారు. ధర తగ్గించి రూ.40కే టెంకాయ విక్రయాలు జరగడంతో భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## సజావుగా పోలీస్ కానిస్టేబుళ్ల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ

జిల్లా ఎస్పీ జగదీష్

08



### ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు

## ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి..



**డివిజన్, మండల స్థాయిలో పిజిఆర్ఎస్ నిర్వహణకు సీరియస్ గా చేపట్టాలి..**

**పిజిఆర్ఎస్కు సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి.. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవు..**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,అర్జీలను స్వీకరించారు.

**కలెక్టర్ ప్రజల నుంచి 516 అర్జీలను స్వీకరించారు.**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ మొదటివారంలో అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్టంగా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. సూపర్ – 6 సూపర్ హిట్ పేరుతో పెద్దఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ డైరెక్టర్లు, ప్రజలు, తదితరులు పాల్గొనే ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జాయింట్ కలెక్టర్ ఇంచార్జిగా ఉంటారన్నారు. సీఎం పర్యటన కోసం అవసరమైన స్థల గుర్తింపు వెంటనే పూర్తి చేయాలన్నారు. ముందుగానే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. సీఎం పర్యటనకు సంబంధించి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని,

మిగతా 2లో

## మట్టి వినాయకుడిని పూజించాలి

**పర్యావరణాన్ని పరిరక్షించాలి**

**జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్**

శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :



వినాయక చతుర్థి పర్వదినం సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరు కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్ర ణ మండలి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన వినాయక చతుర్థి సందర్భంగా నిర్వహించిన జిల్లా పర్యావరణ అను కూల వినాయక చవితి అవగాహన కార్యక్రమంలో భాగంగా సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకుందాం అని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ వినాయక ఉచిత మట్టి విగ్రహాలను కలెక్టరేట్ ఆవరణలో పంపణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ వినాయక చవితి విశిష్టతను కాపాడేం దుకు అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అను కూల వినాయక చవితిని జరుపుకోవాలన్నారు. వినాయక చవితి

మిగతా 2లో

# మట్టి వినాయకుడిని పూజించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

పండుగను సుస్థి రంగా, పర్యావర ణానికి అనుకూలంగా జరుపు కోవాలని, చెరువులు, జల వన రులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల విని యోగం తగ్గిద్దాం లేదా పూర్తిగా మానేయాలన్నారు. మట్టితో చేసిన ప్రతిమలను వాడాలని, విగ్రహాల తయారీకి సహజసి ద్ధమైన రంగులను ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నారా వంటి పదార్థాలను వినియోగించాల న్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పిఓపి) వి గ్రహాల వాడకం నిషేధించ బడిందని, పిఓపిలో హానికరమైన రసాయనాలు నీటి కాలుష్యానికి దారి తీస్తాయని, నీటి వనరుల కాలుష్యాన్ని నివారించడానికి పర్యావరణ అను కూలమైన (క్లే) గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. సుప్రీంకోర్టు, నేష నల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు అను గుణంగా విగ్రహాల తయారీ, నిమజ్జన కార్యక్రమం జరగాలని సూచించారు. వినా యక మండపాలకు అనుమతులు జారీ చేసేటప్పుడు, విగ్రహా ల ఏర్పాటు సమయం లో కూడా రెవెన్యూ డిపార్ట్మెంట్, మున్సిపల్ కార్పొ రేషన్, జిల్లా పంచా యతీ డిపార్ట్మెంట్, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ, పోలీసు డిపార్ట్మెంట్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన సవరించిన మార్గదర్శ కాలను అనుసరిం చాలన్నారు. ఆయా ఆర్డీవోలు వారివారి పరిధిలో పీస్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎండిఐసి నాగ రాజు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధి కారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వజ్రకరూర్ సర్పంచ్‌కు కలెక్టర్ సత్కారం

**జాతీయ పురస్కారం అందుకున్న మోనాలిసాకు కలెక్టరేట్ వేదికగా ప్రశంసలు**



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : దేశవ్యాప్త సర్పంచ్ సంవాద్ పోటీల్లో ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మండ్ల మోనాలిసా జాతీయస్థాయి పురస్కారాన్ని అందుకోవడం రాష్ట్రానికి, ఉమ్మడి జిల్లా అనంతకే గర్వకారణమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రశంసించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ రెవెన్యూ భవన్ వేదికగా జాతీయ పురస్కారం అందుకున్న సర్పంచ్ మోనాలిసాను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఐసిడిఎస్ పిడి నాగమణి, ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి తో కలిసి శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సర్పంచుకు జ్ఞాపిక అందించి అభినందనలు తెలిపారు . భారత నాణ్యత మండలి దేశవ్యాప్త సర్పంచులకు గత జూలై నెలలో నిర్వహించిన పోటీల్లో చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయత్ అనే అంశానికి జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకొని, రూ.35వేల నగుదు బహుమతి అందుకోవడం తెలిసిందే. ఇందుకుగాను రాష్ట్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సర్పంచ్ మోనాలిసాను ప్రశంసిస్తూ అభినందించడం హర్షణీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కొనియాడారు. సత్కారం అందుకున్న వజ్రకరూరు సర్పంచ్ మండ్ల మోనాలిసా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, ఐసిడిఎస్, పిడి సిడిపిఓ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## పండగ పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు : తహశీల్దార్, ఎస్సై



కుందుర్పి, మేజర్ న్యూస్ : వినాయక చవితి సందర్భంగా విగ్రహనిర్వాహ కులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా వినాయక చవితి జరుపుకోవాలని కుందుర్పి తహసిల్దార్ ఓబులేష్, ఇన్చార్జి లోకేష్ లు వినాయక విగ్రహ నిర్వాహకులకు తెలియజేశారు. మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అధ్యక్షతన జరిగిన పీస్ కమిటీలో సమావేశంలో వినాయక ఉత్సవనిర్వహణ సభ్యులకు అవగాహన కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ఐలు మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే వినాయక పండుగలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని ఎలాంటి విఘాతం కలిగించకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని తెలియజేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

# నేడే శ్రీ గౌరసంద్రం మారెమ్మ దేవత వార్షిక పూజోత్సవం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర భాద్రపద బహుళ తదియ మంగళవారం బెలుగుప్ప గ్రామం నందు కొలువదీరిన తల్లి సకల సంపత్ప్రదాయిని అయిన శ్రీ గౌర సంద్ర మారెమ్మ దేవత ఆలయంలో మారెమ్మ దేవతకు వార్షిక పూజోత్సవ కార్యక్రమంలో భాగంగా విశేష పూజా కార్యక్రమంలో నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున దేవి ఉపాసకులు, భవానీ దీక్షాపరులు, అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ జగజ్జనని మారెమ్మ దేవత కృప ఆశీర్వాదములు పొందగలరని తెలిపారు. కార్యక్రమం వివరాలు మంగళవారం ఉదయం ఏడు గంటలకు ధ్వజ రోహణం 8:15 కు అభిషేకం 8:45 వరకు అష్టోత్తర శతనామార్చన 8:45 నుండి కండోల స్వీకారం (మెరివణి బుట్టను తెచ్చుట) 9:15 నుండి



శ్రీ పోతలింగేశ్వర స్వామి దేవస్థానం నుండి అమ్మవారికి ఒడి బియ్యం తెచ్చుట 10:30 నుండి ఒడిబియ్యం సమర్పణ ప్రత్యేక అలంకారము మహా మంగళహారతి 11 గంటల నుండి పురవీధుల గుండా అమ్మవారి ప్రభ ఊరేగింపు మధ్యాహ్నం ఒక గంట నుండి అన్న ప్రసాద వితరణ, (గ్రామ ప్రజల ఆర్థిక సహాయంతో) సాయంత్రం ఆరు గంటలకు సామూహిక కుంకుమార్చన మంగళహారతి రాత్రి 8:30 నుండి భజన కార్యక్రమంలు నిర్వహించబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పై కార్యక్రమంలో మహిళా భక్తులు విశేషంగా పాల్గొని జగన్మాత కృపకు పాత్రులగుదురని మనవి.

## ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇందుకు డిఆర్ఓ ఇన్చార్జిగా ఉండాలన్నారు. డివిజన్, మండల స్థాయిలో పిజిఆర్ఎస్ నిర్వహణకు సీరియస్ గా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ఇందులో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఏపీఐఏసీకి సంబంధించి కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం గ్రామం వద్ద ఎంఎస్ఎంఈ పార్క్ లో భూమి అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టి అందుబాటులో ఉంచాలన్నారు. ఈపిటిఎస్ కు సంబంధించి కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ డేటా అప్లోడ్ ని పూర్తి స్థాయిలో చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఎన్పిసిఐ పెండింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. సానుకూల ప్రజా అవగాహనలో మరింత పురోగతి తీసుకురావాలన్నారు.

## తల్లి, తండ్రి లేకున్నా మేనమామ, తాతల సహకారంతో రెండు ఉద్యోగాలు సాధించిన చంద్రశేఖర్



కుందుర్పి, మేజర్ న్యూస్ : తల్లి, తండ్రి చిన్నప్పుడే చనిపోయిన మేనమామ, తాతల సహకారంతో ఉన్నత చదువులు చదివి రెండు ఉద్యోగాలు సాధించాడు గొల్ల చంద్రశేఖర్. మండల పరిధిలోని కరిగానపల్లి గ్రామానికి చెందిన గొల్ల చంద్రశేఖర్ కు చిన్నతనంలోనే అనారోగ్యం తో తన తల్లి, తండ్రి మరణించారు. తాత చిత్తయ్య, మామ ఆవునిరప్ప సహకారంతో ఉన్నత చదువులు చదివిన చంద్రశేఖర్ రాష్ట్రప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన డీఎస్సీలో ఎస్ఏ (తెలుగు) పిజిటి రెండు ఉద్యోగాలకు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా మేజర్ న్యూస్ తో చంద్రశేఖర్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోయినప్పటికీ మేనమామ, తాత పేద కుటుంబానికి చెందిన వారైనా తమను ఉన్నత చదువులు చదివించారని తమ చదవంతా ప్రభుత్వ పాఠశాలల్లోనూ, ప్రభుత్వ కాలేజీలోనే సాగిందని,తమను ఉన్నత స్థాయికి తీసుకొచ్చిన తాతా, మేనమామ తనకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత చదువుకు పేదరికం, బంధాలు ముఖ్యం కాదని నిరూపించారు చంద్రశేఖర్.

## ప్రమాద బీమా చెక్కు రూ.2లక్షలు అందజేత



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయ సమీపము నందు సోమవారం ఎంపీడీవో వీర్రాజు చేతులు మీదుగా ఓబులాపురం గ్రామానికి చెందిన బోయ వెంకటరాముడి కుటుంబానికి రెండు లక్షలు ప్రమాద భీమా అందజేశారు. ఓబులాపురం గ్రామానికి చెందిన బోయ రాముడి కుమారుడు వెంకటరాముడు ఏప్రిల్ మాసంలో ప్రమాదవశాత్తు మృతి చెందడం, ఎయిర్టెల్ బ్యాంకు అధికారులకు సమాచారం చేరవేయడంతో వారు వివరములు సేకరించి ప్రమాద భీమా చెక్కు రెండు లక్షల రూపాయలను ఎంపీడీవో వీర్రాజులు చేతుల మీదుగా వెంకటరాముడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు చత్రపతి రెడ్డి, జగదీష్, నవీన్ శెట్టి, సంపంగి శ్రీనివాసులు, భాషా, విష్ణువర్ధన్, ఆదిరెడ్డి, షణ్ముఖ రెడ్డి, మారుతి, శ్రీకాంత్, చింతా నరేష్, కోడూరు రాజా రంగారెడ్డి, యుగంధర్ రెడ్డి, ఓబుళపతి, బాలు, సుదర్శన్, రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు మండల వ్యాప్తంగా 137 వికలాంగుల పెన్షన్లు తొలగింపు

**లబో దిబో మంటున్న నోటీసు అందుకున్న వికలాంగులు.**

**కలెక్టర్ కు గ్రీవెన్స్ లో మొరపెట్టుకున్న వికలాంగులు**



కూడేరు మేజర్ న్యూస్: కూ డేరు మండల వ్యాప్తంగా వికలాంగుల పెన్షన్లు137 తొలగించినట్లు మండల ఎంపీడీవో కుళ్లాయి స్వామి ప్రకటించారు. వికలాంగుల పెన్షన్ తొలగించినట్లు నోటీసుల అందుకున్న వికలాంగులు తీవ్ర నిరాశకు గురిఅయ్యారు, మండల వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాలతో కలిపి పూర్తి సమాచారం అందివ్వడం జరిగింది,ఇప్పేరు గ్రామ పంచాయతీ నందు 30 మంది వికలాంగులకు నోటీసులు అందజేశారు, చోళసముద్రం 21,కూడేరు 17 మంది, కమ్మూరు 16, ఉదిరిపికొండ 12, గోటుకూరు13, నారాయణపురం 7, తిమ్మాపురం 4,మరుట్ల 6, కోర్రకోడు 11మంది. మండల వ్యాప్తంగా మొత్తం 137 మంది వికలాంగుల పెన్షన్లు తొలగించారు. సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి వికలాంగుల పెన్షన్లు తొలగింపు పై కలెక్టర్,కి అర్జీల ద్వారా తెలియజేసినట్లు వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, ఎంఆర్పిఎస్ నాయకులు, రాజు, లక్ష్మన్న, వికలాంగుల సంఘం జిల్లా నాయకులు కలగళ్ల ముత్యాలు, కమ్మూరు వన్నూరప్ప, ఎం పరమేష్ తదితరులు విలేకరులకు తెలియజేశారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలంలోని కేజీఎం ఆగ్రో ఏజెన్సీస్ మరియు మన గ్రోమ్ సెంటర్ షాపులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ టీం, మండల వ్యవసాయ అధికారి, రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖ వారు దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. ముఖ్యంగా యూరియా నిల్వలను ధరలను గురించి తనిఖీ చేయడం జరిగింది. కేజీఎఫ్ ఆగ్రో ఏజెన్సీస్ నందు ఈపిఓఎస్ మిషన్ బ్యాలెన్స్ మరియు ఫిజికల్ బ్యాలెన్స్ లకు తేడా ఉన్నందున యూరియా ఎరువును 2.070 టన్నుల సరుకును నిలుపుదల చేయడం జరిగింది. ఎం ఆర్ పి ధరలకే విక్రయించాలని హెచ్చరించడమైనది. రైతు చౌదరిని అడిగి యూరియా ధరలను విచారించడం అయినది. రైతు ఎమ్మార్పీ ధరలకే విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి లీనా వసుందర, సివిల్ సప్లయర్స్ డిప్యూటీ తహసిల్దార్ సుబ్బలక్ష్మి, పోలీస్ సిబ్బంది హరి, షాపుల యజమానులు గౌస్, అమర్నాథ్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

**భారతీయ జనతా పార్టీ యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు మంజుల వెంకటేష్**



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్న సందర్భంగా ముందుగా ప్రతి ఒక్కరికి వినాయక చవితి శుభాకాంక్షలు అని భారతీయ జనతా పార్టీ యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు మంజుల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రికల్ శాఖ, మున్సిపల్ శాఖ అధికారుల దృష్టికి కొన్ని విషయాలు తీసుకురావాలని కోరుతున్నానని ఎలక్ట్రికల్ శాఖకు విజ్ఞప్తి చేశారు. అలాగే పట్టణంలో ఊరేగింపులు జరిగే రహదారులపై గుంతలు ఉండడం వల్ల భక్తులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. కాబట్టి రోడ్ల మరమ్మత్తు పనులను తక్షణమే చేపట్టాలన్నారు. అలాగే పండుగ వాతావరణం శాంతి, సౌభ్రాతృత్వం, ఆనందం నిండుగా కొనసాగేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ట్రయాంగిల్ లవ్‌స్టోరీలో విద్యార్థిని, ఆత్మహత్య

**ప్రియుడి చేతిలో మోసపోయిన, విద్యార్థిని**

**మోసాన్ని భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య.**

**ఈ విషాద సంఘటన అనంతపురం నగరంలోని సాయి నగర్ లో చోటు చేసుకుంది.**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న స్వాతి (22)చదువుతోపాటు ప్రైవేట్ బ్లడ్ బ్యాంకులో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తుంది. అక్కడే పని చేస్తున్నా అరుణ్ (27) తో పరిచయం ఏర్పడింది ఆ పరిచయం ప్రేమగా మారింది అరుణ్ అప్పటికే మరొక యువతితో ప్రేమాయణం నడుపుతున్నాడు స్వాతి తనను కూడా ప్రేమించాలని వెంటపడడంతో స్వాతిని కూడా ప్రేమిస్తూ తన అవసరాలు తీర్చుకున్నాడు. ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుపుతున్న అరుణ్ బాగోతం కొన్ని రోజులకు బట్టబయలైంది ఇద్దరు యువతల ముందు ఒకానొక పరిస్థితుల్లో దొరికిపోయాడు ట్రయాంగిల్ లవ్ స్టోరీ కి ఎండ్ కార్డ్ పడింది. స్వాతి తీవ్ర స్థాయిలో గొడవ పడడంతో ముగ్గురు కలిసి ఒకరు గొడవపడ్డారు తనను మోసం చేసిన కిరణ్ ను తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేస్తూ తనను మోసం చేయడంపై, తీవ్ర విచారణలో ము నిగిపోయింది. విషాదం వ్యక్తం చేస్తూ నిన్నటి దినం తనకు, ఈ జీవితం వద్దని నిర్ణయించుకొని సాయి నగర్ ఒకటవ క్రాస్‌లో తను ఉంటున్న హాస్టల్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. రూమ్‌లో ఉన్నవారు తోటి యువతులు చూసి, హుటాహుటిన స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చూసి స్వాతి చనిపోయిందని నిర్ధారణ చేయడం తో స్వాతిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అవుట్ పోస్ట్ పోలీసుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న రెండవ పట్టణ సిఐ శ్రీకాంత్ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు అనుమానితుడుగా ఉన్న అరుణ్‌ను అదుపులోకి తీసుకొని ట్రయాంగిల్ లవ్ స్టోరీని బయటికి తీశాడు. అరుణ్ పై కేసు నమోదు చేశాడు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు తెలియజేశారు.

## 8 కేజీల గంజాయి స్వాధీనం

**అనంతలో గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురు అరెస్ట్**

**8 కేజీల గంజాయి స్వాధీనం.. అరెస్టు రిమాండ్‌కు తరలింపు.**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : విద్యార్థులకు గంజాయి అమ్ముతున్నా రు అన్న పక్కా సమాచారంతో ఎక్సైజ్ పోలీసు లు అనంతపురం నగర శివారు లోని టీవీ టవర్ సమీపంలో ముగ్గురుని అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుంచి ఎనిమిది కేజీల గంజాయి ను స్వాధీనం చేసుకున్నారు. గత కొంతకాలంగా మెడిసిన్ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు గంజాయి అమ్ముతున్నారు అన్న సమాచారం రావడంతో ఎక్సైజ్ ,పోలీసులు పక్క ప్రణాళికతో వీరిని,వాచ్ చేస్తూ అజ్ఞాత వ్యక్తి ద్వారా వీరు తీసుకున్న పార్సిలను స్వాధీనం చేసుకుని సోదాలు చేశారు. ముద్దాయిలు ముగ్గురు టీవీ టవర్. ఎన్టీఆర్ నగర్ వెంగమ నాయుడు కాలనీలలో గత కొంతకాలంగా, గంజాయిని అమ్ము కుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.

## గైనిక్‌లో గర్భవతులకు అవమానం!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇబ్బందికరంగా ఉంది. అయినా తప్పడం లేదు అదే నిజం. జిల్లా నలుమూలల నుండి నిజమైన పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుంటారు. మరీ ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న గర్భవతుల పరిస్థితి అనిర్వచనీయం. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ విభాగంలోని కొందరు వైద్యులు, వైద్య సిబ్బంది, నర్సులు నిండు గర్భిణీల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తీవ్ర అవమానం చేయడానికి కూడా వెనుకడుగు వేయడం లేదట. ఆఖరికి వీరు ప్రదర్శించే నిర్లక్ష్యం గర్భిణీల ప్రాణాలతో చెలగాటం ఆడే పరిస్థితి అక్కడ నెలకొందని తెలిసింది. అలాంటి సన్నివేశాలే నిన్నటి రోజు ఆదివారం మేజర్ న్యూస్ కంటపడ్డాయి. గైనిక్ విభాగంలో చికిత్స పొందుతున్న షేక్ రేష్మ అనే గర్భిణీ విషయంలో అక్కడి కొందరు సైకో లా వ్యవహరించారని తెలిసింది. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి వెలుగు చూడడం తీవ్ర విమర్శలకు తావిచ్చేలా ఉంది. గర్భిణీ ఆడపడుచులను జాగ్రత్తగా చూసుకోవాల్సిన పీజీ వైద్యులతో పాటు డ్యూటీలో ఉన్న వైద్యులు వైద్య సిబ్బంది సదరు మహిళ పట్ల అత్యంత దారుణంగా వ్యవహరించారని సమాచారం. మీరు పేదవారు, ఇక్కడ మేము ఏం చేసినా, ఏం చెప్పినా పడి ఉండాలి, ఇట్లాంటోళ్లంతా కడుపులు ఎందుకు చేసుకొని వస్తారో ఏంటో, వీరి వల్ల మాకు పై ఆదాయం రాదు, డబ్బు లేని వాళ్లంతా ఎందుకు అంటూనే సూటిపోటి మాటలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిసింది. ఇలాంటి విషయాలపై ఇప్పటికైనా ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టి పెట్టి గర్భవతులైన ఆడపడుచులకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు కల్పించడంతోపాటు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పలువురి అభిప్రాయం.

## వినాయక చవితిని సాంప్రదాయ బద్ధంగా జరుపుకోండి

**గొడవలకు కక్షలకు దిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం**

**రాయదుర్గం గ్రామీణ సీఐ కే.వెంకటరమణ**



డి.హీరేహాళ్ మేజర్ న్యూస్ : వినాయక చవితి పండుగ నేపథ్యంలో గ్రామాల లో కక్షలకు కార్పన్యాలకు దిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ, తాసిల్దారు శ్రీనివాసులు, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు... సోమవారం మండల పోలీస్ స్టేషన్ ఆవరణంలో వినాయక చవితి నిర్వహించే నిర్వాహకులతో ఏర్పాట్లపై, తగిన సూచనలు, సలహాలు గ్రామ పెద్దలకు నిర్వాహలకు వివరించారు.. గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా చిన్న చిన్న సమస్యలకు గొడవలకు దిగితే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని పోలీసులు పేర్కొన్నారు... పండుగ రోజు నుంచి నిమజ్జనం వరకు ఆయా గ్రామ పెద్దలు, నిర్వాకులు శ్రద్ధ తీసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో పోలీసులు గంగన్న, ధనుంజయ, రామాంజనేయులు, మల్లికార్జున, అశోక్ రెడ్డి, రంగా యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి వీధిలో ఉబికి వస్తున్న నీరు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక చాకలి వీధి నందు చాకలి నాగమ్మ ఇంటిదగ్గర గత 15రోజుల నుండి కురిసిన వర్షాలకు వారం రోజుల నుండి బోరులో నుండి నీరు ఉబికి నిరంతరంగా వస్తుంది. ఆ పాత బోరు మూడు సంవత్సరాల నుండి పనిచేయట్లేదని ఆ వీధిలో వారు తెలిపారు. కానీ భారీ వర్షాలకు గత వారం రోజుల నుండి నీరు ఉబికి వస్తుండడంతో ఉబికి వస్తున్న నీటిని చూడడానికి అధిక సంఖ్యలో గ్రామస్తులు రావడం జరిగింది. ఎన్ని అడుగులు బోర్లు వేసిన నీరు పడటం లేదని, మూడు సంవత్సరాలుగా నీరు రాని బోర్ నుండి నీరు రావడంతో ప్రజలు వింతగా చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## వినాయక చవితి ఉత్సవాల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు - ఎస్సై లోకేష్



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వినాయక విగ్రహాలను మండపాలలో నిర్వహించే నిర్వాహకులకు సూచనలు పలు సలహాల పట్ల పోలీస్ స్టేషన్ ఆవరణములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై లోకేష్ మాట్లాడుతూ కంబదూరు మండల వ్యాప్తంగా వినాయక ఉత్సవాలు జరుపుకునేవారు ప్రభుత్వ ఆన్లైన్ పద్ధతిలో నమోదు చేసుకోవాలని ఎస్సై తెలిపారు. అదే విధంగా మండల వ్యాప్తంగా వినాయక ఉత్సవాలు జరుపుకునే ప్రతి ఒక్కరూ మూడు రోజులకు మినహాయించి వినాయక మండపాలు పెట్టరాదని తెలిపారు. నిమర్జనం రోజు డీజే లకు ఎటువంటి పరిస్థితులలో అనుమతి లేదని ఎస్ఐ లోకేష్ తెలిపారు. ఈ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పు అని ఎస్ఐ లోకేష్ మీడియాకు తెలిపారు.

## నిట్టూరు ఉపాధి క్షేత్ర సహాయకుడి పై విచారణ

**విచారణలో పాల్గొన్న జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు**



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారం జాతీయ ఉపాధి హామీ పథకంపై నిట్టూరు గ్రామ ఉపాధి క్షేత్ర సహాయకుడు రంగస్వామి పై కొందరు ఫిర్యాదు చేయడంతో వాటిపై విచారణ జరిపేందుకు జిల్లా విజిలెన్స్ అధికారి గ్రామస్తులతో విచారణ చేపట్టారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిట్టూరు గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రంగస్వామి పై ఫిర్యాదులు ఇవ్వడంతో వాటిపై జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు నిట్టూరు గ్రామ ప్రజలతో ఫీల్ అసిస్టెంట్ రంగస్వామి పై విచారణ చేశారు. అయితే రంగస్వామి పై విచారణకు కొన్ని కారణాల వల్ల శుక్రవారం వాయిదా వేసినట్టు సమాచారం. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు, విజిలెన్స్ అధికారి సలీం భాష, ఏపీవో మద్దిలేటి, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిపై నమ్మకంతో జిల్లాకు పరిశ్రమలు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూజాకీ స్థానంలో రేమండ్స్ వచ్చేలా చూసినందుకు కృతజ్ఞతలు..జీడిపల్లి జలాశయం నుంచి పేరూరు ప్రాజెక్టుకు సాగునీరు అందించే పనులు త్వరగా ప్రారంభించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత డిఆర్సి సమావేశంలో ప్రస్తావించారు. అనంతపురం కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం జరగ్గా.. ఇన్ చార్జ్ మంత్రి టీజీ భరత్, మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన అంశాలను ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రులతో పాటు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. 2018 జనవరి 24వ తేదీన దావోస్ నుంచి 804కోట్ల నిధులతో జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్ట్ కు 4లిఫ్ట్ ల ద్వారా 54కిలోమీటర్లు కాలువ నిర్మాణంతో పాటు పుట్టకనుమ, సోమరవాండ్లపల్లి రిజర్వాయర్లు నిర్మించేలా జీవో ఇచ్చారన్నారు.. 2018లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా పనులు ప్రారంభించి..30శాతం కాలువ పనులు, లిఫ్ట్ పనులు చేశారన్నారు. కానీ ప్రభుత్వం మారిన తర్వాత తోపు ప్రకాష్ రెడ్డి పుట్టకనుమ క్యాన్సిల్ చేసి కొత్తగా ముట్టాల, తోపుదుర్తి, దేవరకొండ ప్రాజెక్టులు నిర్మిస్తామని ప్రగల్బాలు పలికి ఒక ఎకరా భూమి కూడా సేకరించలేదన్నారు. అంతే కాకుండా ప్రాజెక్టు కోసం సుమారుగా ఒక వెయ్యి ఎకరాలకు పైగా భూములు ఇచ్చిన 4 వందల మంది రైతులకు సుమారు 57 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉండగా..7.50 కోట్లు చెల్లించారన్నారు. ఇంకా 50 కోట్లు చెల్లించవలసి ఉండగా... ఇందులో 12.69 కోట్లు టోకెన్ కొట్టినా.. రైతుల ఖాతాలోకి జమ కాలేదన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పై నమ్మకంతో భూములు ఇచ్చారని ఆ రైతులు ఆరేళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. వెంటనే ఈ పరిహారం మంజూరు చేయడంతో పాటు పనులు ప్రారంభించాలని మంత్రులు, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖ అధికారులు ఎమ్మెల్యే అడిగిన వాటిపై వివరణ ఇచ్చారు. మరోవైపు రాప్తాడు సమీపంలో ప్రసన్నాయపల్లి వైపు వెళ్ళు పండమేరు వంక పై నిర్మించిన పైపు కల్వర్ట్ 2024 నవంబర్ లో వర్షాలకు పూర్తిగా కొట్టుకు పోయిందన్నారు. ఈ రహదారిలో పండమేరు వాగు పై బ్రిడ్జి నిర్మించాలన్నారు. అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి – రాచానపల్లి రోడ్డు నుండి ఐదుకల్లు సదాశివన్ కాలనీ వరకు సిసి రోడ్డును వేయుటకు ప్రతిపాదనలు పంపామని.. ప్రస్తుతం ఇది ఏ స్థితిలో ఉందని ఆమె అడిగారు. అన్-కనెక్టెడ్ ఎస్టి గ్రామాలకు ఆత్మకూరు మండలం గొరిదిండ్ల నుండి గొరిదిండ్ల తండా వరకు, ఆత్మకూరు-పేరూరు రోడ్డు నుంచి పాపంపల్లి వరకు, సింగంపల్లి నుండి సింగంపల్లి తండా వరకు బిటి రోడ్డు నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామని అది కూడా ఏ స్థితిలో ఉన్నాయో చెప్పాలన్నారు.

## భక్తిశ్రద్ధలతో కొల్లాపురమ్మ దేవిని ఊరేగించిన బైర సముద్రం ప్రజలు

**దేవి మాతకు ఉదయం నుండి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

**దేవి మాత గంగ స్థానానికి భారీగా తరలివచ్చిన భక్తాదులు**



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బైరసముద్రం గ్రామంలో కొల్లాపూరమ్మ దేవిని ఉదయం నుండి గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవి మాతను గంగ స్నానానికి భాజా భజంత్రిలతో తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు గ్రామ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ తిరుపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పూజారి లింగన్న, బోయ గంగన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు, వన్నూరు స్వామి, గోపాల్, రాజశేఖర్, బోయ తిప్పేస్వామి, అధ్యక్షతన దేవి ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో ప్రతి సంవత్సరం కొల్లాపూర్మదేవి ఉత్సవాలు సోమవారం నిర్వహించి, దేవి మాతను ఊరేగింపుగా దేవి మాతను ఊరేగిపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లక్షన్న, వేపాకుల చిన్న పతులు, బోయ వెనకటేశలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భర్త సహకారంతో మెగా డీఎస్సీ ఎస్జీటీ నందు 54వ ర్యాంక్ సాధించిన జోగప్పగారి కురుబ జ్యోతి



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామం ఇటీవల వెలువడిన మెగా డీఎస్సీ లో 54వ ఓపెన్ ర్యాంక్ లో జోగప్ప గారి కురబ జ్యోతి కనపరిచారు. ఈ సందర్భంగా కురుబ జ్యోతి మాట్లాడుతూ నేడు నేను టీచర్‌గా ఎంపిక కావడం నా కృషి మాత్రమే కాదు, తన భర్త సహాయం, ప్రోత్సాహం వల్లే సాధ్యమైందని, భర్త వెన్నుదన్నుగా ఉండటం నాకు చాలా గర్వకారణం అని, భర్త ఇచ్చిన తోడ్పాటు వల్లే ఇది సాధ్యమైందన్నారు. లేకపోతే ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉండేదాన్ని కాదని, నా భర్త నా జీవితంలో భాగస్వామి మాత్రమే కాకుండా, నా విజయానికి కారణం కూడా అన్నారు. నా భర్తకు ఎల్లప్పుడూ కృతజ్ఞతలుగా ఉంటానని జోగప్ప గారి కురుబజ్యోతి మీడియాకు తెలియజేశారు.



## మా నియోజకవర్గానికి, నిధులు కేటాయించి ప్రాధాన్యత కల్పించండి..

### ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ (డిఆర్సీ) సమావేశం జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, హిందూపురం ఎంపీ పార్థసారథి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్. జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన కళ్యాణదుర్గం ప్రాంతానికి అవసరమైన నిధులు ఇచ్చి, తాగు, సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలనీ కోరడం జరిగింది.

## విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ ఉచితంగా అందించిన ఉపాధ్యాయుడు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎం.పీ.యు.పి హనుమిరెడ్డి పల్లి, విరుపాలపల్లి పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎన్.ఎం.ఎం.ఎస్ మెటీరియల్ ను ఉపాధ్యాయుడు వరద అర్జున్ ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసు మూర్తి, మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా ఎన్.ఎం.ఎం.ఎస్ మెటీరియల్స్ ఇవ్వడం చాలా ఆనందించదగ్గ విషయమని, గత మూడు సంవత్సరాలుగా అర్జున్ మన పాఠశాలలో ఉచితంగా మెటీరియల్ ఇవ్వడంతో పాటు ఫ్రీ కోచింగ్ సదుపాయాన్ని కల్పించి విద్యార్థులు గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులు స్కాలర్షిప్ కు సెలెక్ట్ అయ్యారన్నారు. ఈ సంవత్సరం కూడా ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తున్నారు. ఎక్కువ మంది ఈ సంవత్సరం ఎన్.ఎం.ఎం.ఎస్. స్కాలర్షిప్ పరీక్షలో ఉత్తీర్ణులు కావాలని తెలియజేశారు. విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్ అందించినందుకు ఉపాధ్యాయుడు అర్జున కు ఉపాధ్యాయ బృందం పి.సీ కమిటీ చైర్మన్లు నాగరాజు మరియు రాజు తదితరులు అభినందించారు. అర్జున్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం పిల్లల విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని, ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మధుసూదన్ రావు, రమేష్, హుస్సేన్ పీరా, మహమ్మద్ అలీ, ఎల్లప్ప, వన్నూరుస్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ ఎన్నే రంగస్వామి భజన మందిరం ప్రారంభించిన సర్పంచ్ దంపతులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం మేజర్ గ్రామ పంచాయతీ



యెర్రగుంట గ్రామంలో దళిత కాలనీలో వెలసిన శ్రీ సద్గురు యెన్నేరంగ స్వామి భజన మందిరం మరియు ఆశ్రమము ప్రారంభోత్సవం ఆ గ్రామ సర్పంచ్ వన్నూరమ్మ హనుమంతు దంపతుల చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ వన్నూరమ్మ దంపతులు హనుమంతు కనేకల్ వైసిపి మండల కార్యదర్శి హాజరై సర్పంచ్ వన్నూరమ్మ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసారు. గురు భక్తులందరు సర్పంచ్ దంపతులను శాలువాతో సన్మానించారు. గ్రామ పెద్దల సహాయ సహకారంతో విరాళాలతో దాదాపుగా 4లక్షల రూపాయలతో ఈ భజన మందిరాన్ని 6సెంట్ల స్థలములో అంబేద్కర్ కాలనీలో నిరించుకున్నారు. సందర్భంగా ప్రత్యేక ఆరాధన పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# వికలత్వంలో కూటమి ప్రభుత్వం

- అర్హులైన దివ్యాంగుల పొట్ట గొట్టడమేనా రెడ్బుక్ రాజ్యాంగం
- వచ్చే నెల ఒకటో తారీకు యధావిధిగా పెన్షన్లు పంపిణీ చేయాలి
- లేదంటే నిరసనలు ఉధృతం చేస్తాం
- ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి



**సింగనమల పీసీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ :** అన్ని విధాల అర్హులైన నిజమైన వికలాంగులను గుర్తించలేక కూటమి ప్రభుత్వం నిజమైన వికలత్వంతో కొట్టుమిట్టాడుతుందని వైయస్సార్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరి కూటి కాటమయ్య తన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బుక్కరాయ సముద్రం మండలం వికలాంగుల పరిరక్షణ సమితి నాయకులు మండల అధ్యక్షులు ఎర్రి స్వామి రెడ్డిపల్లి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకి వందలాదిమంది వికలాంగులు మద్దతుగా వైఎస్సార్ పార్టీ మద్దతు తెలపడం జరిగింది ఎమ్మార్వో ఆఫీస్ నందు అనంతపురం టు తాడిపత్రి జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు అక్కడికి ఎమ్మార్వో ఎంపీడీవో సీఐ పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకొని వికలాంగులకు మద్దతుగా నిలిచారు. వైఎస్సార్ పార్టీ నాయకుల్ని అరెస్ట్ చేయడం జరిగింది వరి కూటి కాటమయ్య మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని వచ్చే నెల ఒకటో తేదీ వికలాంగులకి పింఛన్ ఇవ్వకపోతే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటను వేలాదిమంది వికలాంగులతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఈ కూటమి ప్రభుత్వం తెచ్చిన రెడ్ బుక్ రాజ్యాంగం ఏ విధంగా నడుస్తుంది వికలాంగుల పైన మీ అధికారం చలాయించడం అనేది రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారు ఈరోజు ఈ వికలాంగుల కన్నీటి ప్రవాహంలో ఈ కూటమి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం ఇదే విధంగా ఈ కూటమి ప్రభుత్వం కక్ష్య సాదింపులకు పాల్పడితే రాబోయే రోజుల్లో కనుమరుగయ్యే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలియజేస్తున్నాం తొలగించిన వికలాంగుల పెన్షన్ తిరిగి ఒకటవ తేదీ ఇవ్వకపోతే మరుసటి రోజున ఈ ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల అధ్యక్షులు ఎర్రి స్వామి రెడ్డిపల్లి నరసింహారెడ్డి వైఎస్ఆర్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ బండారు మారుతి జయరాం మల్లి పోగులు నాగేష్ జీకే భాష సాకే రామచంద్ర బండారు చిన్ననాగు ముని తదితరులు పాల్గొనడం జరిగినది.

# అర్జీదారులు లేక వెలవెల బోయిన స్పందన కార్యక్రమం

### రెగ్యులర్,తహసిల్దార్,లేకపోవడంతో జిల్లా కలెక్టర్, గ్రీవెన్స్,కు వెళుతున్న అర్జీదారులు...

### మంత్రి కేశవ్ సార్ పర్మనెంట్ తహసిల్దార్‌ను నియమించండి.



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన సోమవారం గ్రీవెన్స్ స్పందన కార్యక్రమానికి అర్జీదారులు స్పందన కార్యక్రమానికి హాజరు ఎక్కువగా వివిధ రకాల సమస్యలపై వచ్చే ప్రజలు స్పందించలేదు, సోమవారం స్పందన కార్యక్రమం అర్జీదారులేక లేక వెలవెల పోయింది, మండల ప్రభుత్వ అధికారులు కూడా ఉదయం 11 అయినా కూడా కొంతమంది అధికారులు హాజరు కాకపోవడం, ఆశ్చర్యానికి గురిచేసింది డిప్యూటీ తాసిల్దార్ ఉదయ భాస్కర్, ఉదయం 9 గంటలకే ఆయన హాజరు కాగా, కొంతమంది అధికారులకు ఆయన ఫోన్లో ద్వారా సమాచారం అందజేసి స్పందన కార్యక్రమానికి హాజరయ్యే రకంగా చర్యలు తీసుకోవడం జరిగింది, కార్యక్రమానికి హాజరైన మండల అధికారులు చేసేదేమీ లేకచరవాణిలో వారి వారి సెల్ ఫోన్ల ద్వారా కాలక్షేపం చేశారు. జిల్లా కలెక్టర్ మండల కేంద్రాల్లో తప్పకుండా స్పందనకార్యక్రమం నిర్వహించాలని, నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో మండల కొంతమంది అధికారులు సరైన సమయమునకు హాజరు కాగా మరి కొంతమంది అధికారులు సమయపాలనకు హాజరు కాలేదు. ఈ సందర్భంగా మండల ప్రజలు తాసిల్దార్ కార్యాలయమునకు సమస్యలపై వచ్చే ప్రజలు కూడేరు మండలానికి రెగ్యులర్ తాసిల్దార్ ను నియమించవలసిందిగా, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు,మండల ప్రజలు కోరుతున్నారు.మండలంలోని ప్రజలు కలెక్టరేట్లోని గ్రీవెన్స్ కు అధిక శాతం హాజరై వారి సమస్యలను జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతున్నది.

## ఒకే గ్రామంలో 9మందికి ఉపాధ్యాయ పోస్టులు

### డీఎస్సీలో సత్తాచాటిన పేదింటి విద్యాకుసుమాలు

### గ్రామంలో 40మందికి పైగా ఉపాధ్యాయ వృత్తిలోనే



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో ఒకే గ్రామానికి చెందిన 9మంది యువతీ, యువకులు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. మండల పరిధిలోని తేనగల్లు గ్రామంలో ఒకే డీఎస్సీలో 9మంది యువతీ, యువకులు ఉపాధ్యాయులుగా విజయ దుందుభి మోగించి మండల ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. అందరూ పేద, మధ్య, తరగతి కుటుంబాలకు చెందిన వారే వారి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి తమను కష్టపడి చదివించినందుకు వారి కష్టాన్ని ఉమ్ము చేయకుండా ఉద్యోగాలు సాధించాలని తపనతో ఇష్టపడి చదివి డిఎస్సిలో మంచి మార్కులు సాధించి ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. లక్ష్మణమూర్తి (ఫిజికల్ సైన్స్ అసిస్టెంట్), యశ్వినాభాను (బయాలజీ అసిస్టెంట్), నీలకంఠ (సోషల్ అసిస్టెంట్, గంగాధర్ (సోషల్ అసిస్టెంట్), హరీష్(పిఈటి), సురేష్ బాబు, (పిడి) జ్యోతి(ఎస్జీటీ), శ్రీకాంత్ (ఎస్జీటీ) బండితేజ (ఎస్జీటీ)లుగా ఎంపికయ్యారు. ఈ గ్రామంలో ఇప్పటికీ 40మందికి పైగా ఉపాధ్యాయులతో ఉన్నవారు ఉన్నారు. మీరు డీఎస్సీలో విజయం సాధించడం పట్ల గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## రాష్ట్ర సాఫ్ట్బాల్ పోటీలకు అనంత బాలికల జట్టు ఎంపిక..

### విజయంతో తిరిగి రావాలి రాష్ట్ర సాఫ్ట్బాల్ సీఈవో సి. వెంకటేశులు

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఈనెల 30, 31వ తేదీల్లో గుంటూరు జిల్లా లయోలా కాలేజీలో జరగనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ క్రీడా పోటీలలో పాల్గొనే అనంత జిల్లా బాలికల జట్టును సోమవారం స్థానిక అనంత క్రీడా గ్రామంలో ఎంపిక చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలు, పాఠశాలల నుండి దాదాపు 60 మంది క్రీడాకారుణి లు హాజరుకాగా.. వారిలో 16 మందిని, మరో నలుగురిని స్టాండ్ పైగా ఎంపిక చేశారు. ఈ ఎంపిక పోటీలను సాఫ్ట్ వాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గాయత్రి, కార్యదర్శి గంగమ్మ పర్యవేక్షించారు. ముఖ్య అతిథులుగా స్పోర్ట్స్ గ్రాస్ రూట్ డైరెక్టర్ వంశీకృష్ణ, రాష్ట్ర సీఈఓ వెంకటేశులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈవో వెంకటేశులు మాట్లాడుతూ... క్రీడాకారుణి లు ఆత్మవిశ్వాసంతో ఆడి విజయంతో తిరిగి రావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభాకర్, రమేష్, ఫకీరప్ప, చంద్రశేఖర్, లతాదేవి, జయలక్ష్మి, జ్యోతి, కవిత, వరుణ్, మహేష్, అశోక్, రాజు వివిధ పాఠశాలలకు చెందిన పీఈటీలు పాల్గొన్నారు.

## హిందూపురం పార్లమెంట్ తెదేపా విస్తృత స్థాయి సమావేశం

### -హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ కమిటీ కూర్పు పై పుట్టపర్తి జిల్లా తెదేపా పార్టీ కార్యాలయంలో సోమవారం జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత, జిల్లా పరిశీలకులు రాష్ట్ర మంత్రి టీజీ భరత్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మారెడ్డి శ్రీనివాసరెడ్డి,ఎంపీ పార్థసారథి అదేవిధంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, ఎమ్మెల్యేలు పరిటాల సునితమ్మ, కందికుంట ప్రసాద్,పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అనుబంధ కమిటీలు, పార్లమెంట్ కమిటీలు, జిల్లా అధ్యక్షుల ఎన్నిక తదితర అంశాలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం తెదేప్షా ఇంచార్జి పరిటాల శ్రీరామ్, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఛైర్మన్, కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు కౌన్సిలర్లు మార్కెట్ యార్డ్ చైర్మన్, సింగల్ విండో అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులు, అన్ని అనుబంధ కమిటీ నాయకులు,ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఈడీ, ప్రొఫెషనల్ కోర్సులకు మెగా సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్కే యూనివర్సిటీ పరిధిలోని బీడీ, ఇతర ప్రొఫెషనల్ కోర్సులకు చదివే విద్యార్థులు అని వార్య కారణాలు వల్ల పరీక్షలకు హాజరు కాకపోయినా వారికి గత కొన్ని సంవత్సరాలుగా మెగా సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించక పోవడంతో ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పరీక్షలు నిర్వహించాలని ఎస్కేయూ పరీక్షల విభాగం డైరెక్టర్ రమణ, ఎగ్జామినేషన్ కంట్రోలర్ శ్రీరాములు నాయక్ కు ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు ప్రసాద్, నాయకులు మద్దెల చెరువు వెంకీ, గురు, అశోక్, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : మేజర్ న్యూస్ : నగరంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో అనంతపురం జిల్లా సాఫ్ట్ బాల్ మహిళల సీనియర్ జట్టు ఎంపిక సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గాయత్రి కార్యదర్శి గంగమ్మ నేతృత్వంలో ఉమ్మడి జిల్లాకు చెందిన క్రీడాకారిణిలు పాల్గొన్నారు. వారిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈనెల 30 31 వ తేదీన గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లిలో లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రస్థాయి పోటీలో నిర్వహించనున్నారు. రాష్ట్ర సాఫ్ట్బాల్ అసోసియేషన్ సీఈవో వెంకటేశులు ఆర్డిటి గ్రాస్ రూట్ డైరెక్టర్ వంశీకృష్ణ ప్రభాకర్ రమేష్ పకీరప్ప చంద్రశేఖర్ లతాదేవి జయలక్ష్మి జ్యోతి కవిత వరుణ్ మహేష్ అశోక్ రాజు వివిధ పాఠశాలలకు చెందిన పిఈటిలు పాల్గొన్నారు. టి లక్ష్మి ముద్దనాయన పల్లి, సురేఖ కేజీబీవీ తాడిమర్రి, మౌనిక సోమందేపల్లి, ధరణి ముదిగుబ్బ నాగ ప్రసన్న లక్ష్మీ యాదవ్ గుంటూరు లావణ్య రాప్తాడు పల్లవి కేజీబీవీ తాడిమర్రి మూడ్చిత జడ్పీహెచ్ఎస్ కనగానపల్లి రాధిక నూతిమడుగు ధరణి పెద్ద పడమల బసంతి అనంతపురం కస్తూరి దాడి తోట శ్రావణి కోకిల జాహ్నవి కేజీబీవీ పుట్లూరు సుప్రియ రాకెట్ల రిషిత ఎంపికయ్యారు.

## పేదల ఆకలి తీర్చడమే అన్నదాన లక్ష్యం

పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 97 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఓబులేసు, సుబ్బయ్య,లోమడ రాము,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### - అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు - జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్** : తమ సమస్యలు పరిష్కారం అవు తాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమ స్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికా రులను జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదే శించారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ పుహాల్లో ప్రజా సమ స్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ తో పాటు ఇం చార్జి డిఆర్వో సూర్య నారాయణ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ సుబ్బ య్య, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, డిఆర్డీఏ పిడి నరసయ్య హాజరై ప్రజల నుండి ఫిర్యా దులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ ఫిర్యా దుదారుల విజ్ఞప్తుల ను సంబంధిత అధి కారులు క్షేత్ర స్థాయి లో క్షుణ్ణంగా పరిశీ లించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీ దారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్ప నిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజ లు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులు..



హిందూపురం మండ లం కోటిపి గ్రామానికి చెందిన జి. గంగప్ప తన ఇంటి ఆధారాలు లేవని తనకు వృద్ధ్య ప్య పింఛన్ మంజూ రుకు కోస్ చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తచెరువు మండలం విరుపాపురం గ్రామా నికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి తనకు వచ్చే వికలాంగ పింఛను నిలిపారని, తిరిగి మంజూరు చేయాలని అభ్యర్థించారు.నల్లమడ మండలం రామా పురం గ్రామానికి చెందిన డి. గంగమ్మ తనకు వృధ్యాప్య పింఛను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో పుట్ట పర్తి-63 , పెనుకొండ- 83, ధర్మవ రం-52 , కదిరి-42అర్జీలు, మొత్తం 240 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు.

# ఆధార్‌తో ఓటర్ ఐడిని అనుసంధానం చేయాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : బీహార్ రాష్ట్రము లో భారతదేశ ఎలక్షన్ కమిషన్ చేపట్టిన ఎస్ ఐ ఆర్ ద్వారా పలు కారణాల వల్ల తొలిగించిన ఓటరు ను తిరిగి నమోదుకై ఆధార్ కార్డు ను కూడా ఓటరు నమోదుకు ప్రామాణికంగా తీసుకోవాలని సుప్రీం కోర్టు ఇచ్చిన అవకాశం భవిష్యత్తు లో దేశంలో ఎవరు కూడా ఏక పక్షంగా ఓట్లు తొలగింపుకు అవకాశం ఉండదని, భవిష్యత్తు లో ఎన్నికల కమిషన్ ఓటర్ ఐడి ని ఆధార్ తో అనుసంధానం చేయాలని వైయస్ఆర్సీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హబూబుల్లా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికలలోఎలక్ట్రానిక్ మిషన్ ఈవీఎం కాకుండా బ్యాలెట్ పేపర్ తో ఓటింగ్ జరిగితే ఇక ఎవ్వరికి ఎటువంటి అనుమానం లేకుండా చట్టసభలకు జరుగు ఎన్నికలు నిష్పక్షపాతంగా సజావుగా జరిగి ప్రజాస్వామ్యాన్ని కాపాడే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఎన్నికలు ఎలక్ట్రానిక్ యంత్రము ఈవీఎం ద్వారా జరిగే ఎన్నికలు ఎన్నో అనుమానాలు ఉన్నాయని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులలో ఆధార్ ను ఓటర్ గుర్తింపుకు ఒక ప్రామాణికంగా తీసుకోవాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అన్నారు. భారతదేశ ఎన్నికల కమిషన్ ఇంకొక్క అడుగు ముందుకేసి ఓటర్ ఐడి ని ఆధార్ తో అనుసంధానం జరపాలని కోరారు. దీనివల్ల భవిష్యత్తు లో ఫిగర్ ప్రింట్ ద్వారా ఓటర్ ను గుర్తించే ప్రక్రియ కు అవకాశం దొరుకుతుందన్నారు. విధంగా ఓటర్ లిస్ట్ ను కూడా ఆన్ లైన్ ఓటర్ లిస్ట్ అందుబాటులోకి వస్తుంది ఈ విధంగా ఈవీఎం మోసాలకు చెక్ పెట్టవచ్చు అనే కారణంగా ఓటర్ ఐడి ని ఆధార్ తో లింకు చేయాలి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

### ప్రజల నుంచి 60 పిటీషన్లు స్వీకరించిన జిల్లా ఎస్పీ.జగదీష్.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ.జగదీష్ పాల్గొన్నారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ 60 పిటీషన్లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. చట్టపరంగా పరిష్కారమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని నిర్దేశిత గడువు లోపే ఫిర్యాదులకు పరిష్కారం చూపించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో, పారదర్శకంగా, సమర్థవంతంగా ప్రజల సమస్యలపై పోలీస్ విభాగం బాధ్యతగా స్పందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## పెన్షన్‌ల తొలగింపుపై వికలాంగుల ఆందోళన



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: పింఛన్ల తొలగింపు పై బుకాయ సముద్రం మండల కేంద్రంలో ని అనంత పురం- తాడిపత్రి పోవు రహదారి పై వికలాంగులు సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వికలాంగులు మాట్లాడుతూ అర్హత ఉండి కూడా పింఛన్లను తొలగించడంతో వికలాంగులు ఆందోళన వ్యకం చేశారు. వెంటనే పింఛన్ నోటీసులను వెనక్కు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు ,ఎమ్మార్వో శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో సల్మాన్ రాజ్, ఘటన స్థలానికి చేరుకొని అర్హత ఉన్న వారందరికీ పింఛన్ వస్తుందని చెప్పడంతో వికలాంగులు ధర్నా విరమించారు.

## నేషనల్ పోటీలకు ఎంపికైన సివీ మణిష్ కుమార్




కదిరి, మేజర్ న్యూస్ : ప్రకాశం జిల్లా మార్కాపురం లో 2025 సీబీసీఎస్ సౌత్ జోన్ తైక్వాండో పోటీలలో సివి మనీష్ కుమార్ అండర్ 17 (38 కేజీల విభాగం) లో పోటీ పడి సిల్వర్ మెడల్ సాధిస్తూ నేషనల్స్ కు ఎంపిక య్యాడు. ఈ పోటీ వచ్చే నెలలో గ్వా లియర్ లో జరగను న్నట్లు తెలిపారు. గత 6 నెలలుగా కఠిన మైన శిక్షణ ఇచ్చిన కోచ్ శ్రీనివాస్ కి హృద యపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి – డీఎస్పీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వినాయక చవితి పండుగను సుఖశాంతులతో ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవాలని డి.ఎస్.పి హేమంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని షిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం డిఎస్పీ హేమంత్ కుమార్ మాట్లాడుతూ వినాయక విగ్రహాలను ప్రతిష్టించే రోజు నుంచి నిమజ్జనం చేసే వరకు ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వరాదని, తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, అధికారుల యొక్క సూచనలను కూడా పాటించాలని వారు స్పష్టం చేశారు. అదేవిధంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జనాలను తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేసుకుని క్యూఆర్ కోడ్ పొందాలని తెలిపారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కాకుండా ముందుగానే జాగ్రత్తలు వహించాలని తెలిపారు. అగ్ని ప్రమాద పరికరాలు కూడా సిద్ధం చేసుకోవాలని తెలిపారు. లౌడ్ స్పీకర్లు రాత్రి పది గంటల నుంచి ఉదయం 6గంటల వరకు ఎవ్వరు కూడా వినియోగించరాదని తెలిపారు. మండపాల వద్ద ఇసుక బస్తాలు నీటి బకెట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, హరీష్ బాబు, అంబటి సతీష్, గుండా పుల్లయ్య, గిర్రాజ్ నగేష్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు వేణుగోపాల్, బిజెపి నాయకులు సాకే ఓబులేష్, జింక చంద్రశేఖర్ తో పాటు అధిక సంఖ్యలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**-జేఎన్టీయూ మెకానికల్ విభాగాధిపతి వేణుగోపాల్ రెడ్డి**

**-ఎస్వి ఐ టి కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ డే**



**రాప్తాడు మేజర్ న్యూస్** :ఇంజనీరింగ్ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత స్థానాలను అందుకోవాలని జేఎన్టీయూ మెకానికల్ విభాగాధిపతి వేణుగోపాల్ రెడ్డి అన్నారు . మండల పరిధిలోని ఎస్ వి ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో కరస్పాండెంట్ బి వి ఆర్ శర్మ ,చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి ,వైస్ చైర్మన్ వెన్నపూస రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా సోమవారం ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ మెకానికల్ విభాగాధిపతి వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొదటి సంవత్సరంలో నుంచే తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్తులో విశేషమైన విజయాలు సాధించవచ్చని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యనిర్దేశంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు ఎలా విజయం వైపు దారి ఎంచుకోవాలో, వారి ప్రయాణం ఎలా ఆత్మవిశ్వాసంతో ఉండాలో వివరించారు. మార్గదర్శకత, క్రమశిక్షణ, స్వీయాభివృద్ధి వంటి అంశాలపై ప్రాధాన్యత కలిగిన సందేశం ఇచ్చారు.కార్యక్రమంలో స్పెరోనిక్స్ కంపనీ కి చెందిన హ్యూమనాయిడ్ రోబోట్ల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు వాటిని ఆసక్తిగా పరిశీలించి, వాటితో పరస్పర చర్యల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందారు.ఈ కార్యక్రమంలో హెచ్ %డ% ఎస్ విభాగాధిపతి డాక్టర్ ఏ. చంద్రబాబు , అధ్యాపకులు ,విద్యార్థుల తల్లి దండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బొగ్గు కమీషన్ల కోసం తెలుగు తమ్ముళ్ల కుమ్ములాట

**-ఇద్దరికీ గాయాలు సఫారీ అద్దాలు ధ్వంసం**

**-నల్ల బోయినపల్లిలో పిస్టల్ స్వాధీనం చేసుకున్న పోలీసులు**





**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అధికార పార్టీలోనే రెండు వర్గాల మధ్య కమిషన్ల విషయంలో ఘర్షణ చెలరేగింది దీనిపై పోలీసులు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సోమశేఖర్ తెలిపారు వివరాలకు వెళితే మండల పరిధిలోని నల్లబోయినపల్లి వద్ద ఆదివారం రాత్రి టిడిపి వర్గీయుల ఘర్షణలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా ఒక వాహనం ధ్వంసం చేశారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని కాటమకుంట గ్రామ సమీపంలో బొగ్గుల వ్యాపారులు బొగ్గులు కాల్చుకుంటున్నారు వారి నుండి కట్టకిందపల్లి విశ్వనాథ్ నాయుడు అనుచరులకు బొగ్గులు కాల్చేవారు ఒక లారీకి పదివేల వరకు కమీషన్ ఇస్తున్నారు. ఆదివారం రాత్రి బొగ్గులను లోడు చేసుకుని కాటమకుంట నుండి బొగ్గుల లారీ వస్తుండగా గంటాపురం జగ్గు అనుచరులు కౌశిక్, సాంబ నల్ల బోయినపల్లి వద్దకు రాగానే లారీని ఆపి మా వాటా ఇచ్చేవరకు పంపమని లారీని ఆపారు ఈ విషయం తెలుసుకున్న విశ్వనాధ్ తన అనుచరులతో కలిసి ఆపిన లారీ వద్దకు వెళ్లారు. నీకు ఏం సంబంధం ఉందని లారీని ఆపావు బొగ్గుల లారీ వారికి కావలసిన పరిమితులతో పాటు అన్ని అనుమతులు ఉన్నాయని వాగ్వాదానికి దిగారు దీంతో మాట పెరగటంతో జగ్గు అనుచరులపై విశ్వనాథ్ అనుచరులు దాడి చేశారు ఈ దాడిలో జగ్గు అనుచరులు సాంబా కౌశిక్ తీవ్రంగా గాయపడ్డారు. సఫారీ వాహనం అద్దాలు ద్వంశమయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు 108 లో బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ తన సిబ్బందితో నలబోయినపల్లి గ్రామానికి చేరుకుని దాడికి పాల్పడిన విశ్వనాథ్ తో పాటు అతని అనుచరులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న డీఎస్పీ హేమంత్ కుమార్ బత్తలపల్లి పోలీస్ స్టేషన్కు చేరుకొని సీఐ ప్రభాకర్ ఎస్ఐ సోమశేఖర్ తో గొడవకు గల కారణాలను అడిగి తెలుసుకుని గొడవపడిన వారికి కౌన్సిలింగ్ చేశారు. అయితే పోలీసులకు మాత్రం కౌశిక్ వేరే విధంగా ఫిర్యాదు చేశారు. విశ్వనాథ్ నాయుడు వద్ద డ్రైవర్ గా పని చేసే సమయంలో రెండు లక్షల రూపాయలు అప్పు చేశానని ఆ అప్పు తిరిగి ఇచ్చినా ప్రాంసరీ నోట్లు ఇవ్వలేదు దీంతో నేను ఆయన వద్దకు డ్రైవర్ గా వెళ్లలేదు ఆదివారం సాంబార్ తో కలిసి బత్తలపల్లికి వస్తున్నాగా నల్లబోయినపల్లి హై స్కూల్ సమీపంలో విశ్వనాధ్ తన అనుచరులతో వచ్చి మా వాహనాన్ని ఆపి దాడి చేశారని ఫిర్యాదు చేశారు. కౌశిక్ ఫిర్యాదు మేరకు విశ్వనాథ్ నాయుడు, కళ్యాణ్, సురేంద్ర, రాజేష్ చౌదరి, చంద్రాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

**నల్ల బోయినపల్లిలో పెట్రోల్ కలకలం**

మండలంలోని నల్లబోయినపల్లికి చెందిన కౌశిక్ ఇంట్లో ఆదివారం రాత్రి ఎస్ఐ సోమశేఖర్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు నల్లబోయినపల్లికి చెందిన శంకరయ్య కుమారుడు కౌశిక్ ఇంట్లో పిస్టోల్ ఉన్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ తన సిబ్బందితో కౌశిక్ ఇంటికి చేరుకొని పెద్దమనుషుల సమక్షంలో సర్చ్ నోటీస్ ఇచ్చి ఇల్లు గాలించగా ఒక ట్రంక్ పెట్టెలో దాచిన స్వాధీనం చేసుకుని వాళ్ళ తల్లి రామాంజి నమ్మను విచారించగా ఫెస్టివల్ గురించి తనకు తెలియదు అంతా నా కొడుకు కే తెలుసు అని సమాధానం ఇవ్వడంతో ఎస్సై కృష్ణకు తరలించి ఆయుధ చట్టం క్రింద కేసు నమోదు చేశారు. నల్ల బోయినపల్లి గ్రామంలో పెట్రోల్ దొరకడంతో మండల వ్యాప్తంగా కలకలం రేగింది.

# వినాయక చవితి వేడుకలకు మంత్రి హాజరు

**- ధర్మవరం లో పలు వినాయక పూజల్లో పాల్గొంటున్న మంత్రి సత్యకుమార్**





**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం, ఉదయం 9:00 గంటలకు ధర్మవరంలోని వివిధ గణేష్ మండపాల పూజా కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈ విషయాన్ని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంత్రి పర్యటనలో పట్టణంలోని ముఖ్య గణేష్ మండపాలకు వెళ్లి, స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, ఆశీర్వచనం పొందడం వంటి కార్యక్రమాలు కూడా ఉంటాయని హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరంలో ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకొని తగిన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు.

## ఒకే గ్రామంలో ముగ్గురికి వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం మండలం గుట్టకిందపల్లి కి చెందిన ముగ్గురికి వ్యాయామ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. 2 రోజుల క్రితం విడుదల ఐన డీఎస్సీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఇందులో గుట్ట కింద పల్లి కి చెందిన ముగ్గురికి వ్యాయామ ఉపాధ్యాయ ఉద్యోగాలు లభించడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యాయామ ఉపాధ్యాయ పోస్ట్ కి ఎన్ని కావడం గర్వకారణంగా ఉందని ఉపాధ్యాయ పోస్టులు సాధించిన వారి సన్నిహితులు పేర్కొన్నారు.వ్యాయామ డీఎస్సీలో జిల్లా స్థాయి లో కే .నాగార్జున 16వ ర్యాంక్, గవ్వల మల్లేసు 18వ ర్యాంక్, డి .ప్రతాప్ 28వ ర్యాంక్ సాధించి ఉద్యోగానికి ఎన్నిక అవడం పట్ల స్థానిక వ్యాయమ ఉపాధ్యాయులు వి నాగేంద్ర హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## నేత్రదానంపై విస్తృత అవగాహన



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు సెప్టెంబర్ 8వ తేదీ వరకు నేత్రదాన వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వారోత్సవాలను వైద్య అధికారి డాక్టర్ హరిత ఆధ్వర్యంలో ప్రారంభించారు. వారోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేత్రదానం అనేది ఒక గొప్ప దానమని, దీనివల్ల కంటిచూపు కోల్పోయినవారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని అన్నారు. ప్రతీ ఒక్కరూ చనిపోయిన తర్వాత తమ కళ్ళను దానం చేసి, మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గత ఏడాది మరణించిన హెచ్ ఎం మ్ నాగిరెడ్డి కళ్ళు దానం చేశారు అందుకు అతని బార్య కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిని అనురాధ , కంటి వైద్యులు ఊరుకుందప్పా , వైద్య సిబ్బంది, రామ్ కుమార్ , లక్ష్మి దేవి, జానకి రామ్, హర్ష వర్ధన్ ,ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు నేత్రదానం ప్రాముఖ్యతపై గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్లకార్డులతో ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్యపరిచారు.

## కమ్మవారి పల్లి సచివాలయంలో ఇద్దరు అధికారుల ఘర్షణ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కమ్మవారిపల్లిలో ఇద్దరు అధికారుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పంచాయతీ సెక్రెటరీ ఫరూక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాలాజీ మధ్య విధుల విషయం లో వాగిద్వం జరిగి ఘర్షణల చోటు చేసుకుంది. ఇరువురు మధ్య తోపులాటలో పంచాయతీ సెక్రెటరీ ఫరూక్ చేయికి ఫ్యాక్చర్ ఐయింది. ఇంజనీరింగ్ అసిస్టెంట్ అను పంచాయతీ కార్యదర్శి ఫరూక్ ఇద్దరూ కమ్మవారిపల్లి ఎస్సీ కాలనీ నందు సర్వే చేస్తుండగా, ఇద్దరికీ మాట మాట వాదించుకోగా, బాలాజీ అను వ్యక్తి ఫరూక్ అబ్దుల్లా అను వ్యక్తిని క్రింద పడేసి దాడి జరిగినట్లు స్థానికులు తెలిపారు. వెంటనే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా మెరుగైన వైద్యం కోసం హిందూపురం పంపించడం జరిగింది.

## అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడు ఆత్మహత్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శివానగర్లో గల పామిశెట్టి చౌడయ్య (61 సంవత్సరాలు) అప్పుల బాధ తాళలేక తన ఇంటి మిద్దె పైన గల రూములో సోమవారం మధ్యాహ్నం ఉరివేసుకొని మృతి చెందాడు. వన్ టౌన్ పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలకు వెళితే, మృతుడు చౌడయ్య కుటుంబ సభ్యులు కూడా మగ్గం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగించేవారు. ఇటీవల వర్షానికి మగములో నీరు చేరడం, చీరలతో నష్టం జరగడం, నేసిన చీరకు గిట్టుబాటు ధర లేకపోవడం లాంటి ఘటనలు మృతిని తీవ్ర మనోవేదనకు గురిచేశాయి. అదేవిధంగా తన కూతురు పెళ్లికి చేసిన అప్పులు, కొన్ని అశుభ కార్యాలు కావడం వలన ఎంతో వేదనకు గురయ్యాడు. క్షణికమైన ఆవేశంతో ఉరివేసుకొని మృతి చెందడం జరిగిందని తెలిపారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## వినాయక చవితి గ్రామాల్లో ప్రశాంతంగా జరుపు కోవాలి



పరిగి మేజర్ న్యూస్:పరిగి మండలంలో వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎమ్మార్వో హసీనా సుల్తానా పరిగి ఎస్సై రంగడు యాదవ్ ఎంపీడీవో రెడ్డప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం వినాయక ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించే కమిటీల వారిచే సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్వో హసీనా సుల్తానా ఎంపీడీవో రెడ్డప్ప విద్యుత్ శాఖ అధికారులు పాల్గొని, వినాయక ఉత్సవ విగ్రహ ఏర్పాట్లు తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి వివరించారు. అనంతరం ఎస్సై రంగడు యాదవ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, సులభతరం చేయడానికి ప్రత్యేక పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. గణేష్ ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పంపిణీ చేపట్టాలి..
### - డీలర్లకు తహసిల్దార్ నారాయణస్వామి సూచన



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :ప్రభుత్వం పేదల సంక్షేమానికి కోట్లాది రూపాయలు వ్యయం చేసి సబ్సిడీ ధరలపై అందిస్తున్న నిత్యా వసర సరుకుల ను పారదర్శకంగా, ఫిర్యాదులకు తావు లేకుం డా పంపిణీ చేయాలని చౌక దుకాణాల డీలర్లకు తహసిల్దార్ నారాయణస్వామి తెలిపారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా తాసిల్దార్ నారాయణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు, నూతన మార్గద ర్శకాల మేరకు పంపిణీ చేపట్టాలని ప్రతినెల 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు వృద్ధులకు ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు అందజే యాలని, ప్రతినెల ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు దుకాణాలను నిర్వ హించాలని, లబ్ధిదా రులకు ప్రభుత్వం కేటాయించిన తూకాల మేరకు తక్కువ లేకుండా బియ్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్డిటి మునిస్వామి, ఆర్ఐ భాస్కర్ రెడ్డి, పలువురు డీలర్లు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం..



మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర మండలం చందకచర్ల పంచాయతి భీమరాయనపల్లి గ్రామంలో రచ్చ బండ కార్యక్రమం ఎస్, ఎల్, ఈరలక్కప్ప ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి లీగల్ సెల్ అధ్యక్షులు వైసి, గోవర్ధన్ రెడ్డి,మండల కన్వీనర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో అబ్జర్వర్ బాలరెడ్డి. పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలని పార్టీ కార్యక్రమాలను ఏ విధంగా నిర్వహించాలని మరియు అందరూ కలసికట్టుగా ఉంటూ పార్టీని గెలిపించుకోవాలని అప్పుడే వైఎస్ఆర్సిపి,నాయకుల మనగడ సాధ్యమవుతుందని వైసీపీ నాయకులు కార్యకర్తలు అందరు కూడ పార్టీ కోసం కృషి చేస్తూ వైసిపిని కాపాడుకోవాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షులు,మాజీ డీలర్ హరిప్రసాద్, నారాయణస్వామి,కే పి దివాకర్,నాగరాజు,రైతు సంఘం అధ్యక్షులు శంకరప్ప,గ్రాడ్యుయేట్ అధ్యక్షులు గిరీష్,యూత్ అధ్యక్షులు దాసన్న, ధనుంజయ, తిమ్మరాయప్ప,విజయ్,వార్డ్ మెంబర్లు మంజు,బాలు,నిత్యానందం, నారాయణస్వామి, శశిధర్,శ్రీనివాసులు, సుధాకర్,వెట్టి మంజునాథ్,బిటి,అనిల్,కే వై,హరి,రవీంద్ర,ఎల్బీ మారుతి,ధర్మనాయక్, శ్రీధర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

గుడిబండ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మోర్ బాగల్ గ్రామంలో సోమవారం విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ శ్రీధర్, ఎస్సై కుల్లాయప్ప అదే విధంగా మండల వ్యవసాయ అధికారి వీర నరేష్ కలిసి గ్రామంలోని రైతు సేవ కేంద్రం, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్టోర్స్ మరియు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్టోర్స్ ఎరువుల దుకాణాలను వారు తనిఖీ చేసి దుకాణాలలో నిలువ ఉంచిన ఎరువులను, ఆన్లైన్ చేసిన ఎరువులను అధికారులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిఐ శ్రీనివాసులు, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ సురేష్ కుమార్, విజిలెన్స్ ఎస్సై గోపాలుడు, రైతు సేవ కేంద్రం అధికారులు రుహీన, వెంకటేష్ బాబు, ఎరువు దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.




# ట్రాన్స్‌ఫార్మర్ కోసం బైఠాయించిన రైతులు..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: తమ భూములలో పంటలను సాగు చేసుకోవడానికి విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయాలని రైతు రెండు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసుకోగా, రాజకీయ కారణాలతో అధికారులు ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయడం లేదంటూ రైతు కలెక్టర్ కార్యాలయంలో ఆందోళనకు దిగారు. ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని రేగటిపల్లి పంచాయతీకి చెందిన విశ్వనాథరెడ్డి కొనుగోలు చేసిన భూమిలో రెండు సంవత్సరాల క్రితం నూతన బోరు వేసుకున్నాడు. నూతనంగా వేసుకున్న బోరుకు విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయాలని రైతు విశ్వనాథ్ రెడ్డి రెండు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసుకున్నాడు. ఆరు నెలల క్రితం విద్యుత్ కనెక్షన్ మంజూరు కాగా అందుకు సంబంధించిన మెటీరియల్ ఇచ్చిన అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వడంలేదని, పలుమార్లు అధికారులు చుట్టూ తిరిగిన పట్టించుకోకపోవడంతో సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కు విన్నవించుకున్నారు. రాజకీయ కారణాలతో విద్యుత్ శాఖ అధికారులు తమకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వడం లేదని రేగాటిపల్లి సర్పంచ్ సురేష్ రెడ్డి తో కలిసి స్పందన కార్యాలయంలో ఆందోళనకు దిగారు. ఈ విషయంపై స్పందించిన



కలెక్టర్ సంబంధిత రైతుకు ట్రాన్స్ఫార్మర్ ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. వెంటనే రైతుకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ విషయంపై ట్రాన్స్కో ఎస్సీ సంపత్ కుమార్ సంబంధిత రైతు, సర్పంచ్ తో మాట్లాడుతూ ధర్మవరం జనసేన పార్టీ ఇంచార్జ్ చిలకం మధుసూదన్ రెడ్డి తో మాట్లాడితే మీ పని అయితుంది అని చెప్పగా, నీ చేతిలో ఉన్న పని మీరు చేయాలి కానీ వారితో మేమెందుకు మాట్లాడాలి అంటూ వాదనకు దిగారు. దీంతో స్పందన కార్యాలయంలో కాసేపు గందరగోళం నెలకొంది.

## గణేషుడి ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించుకోవాలి



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు సోమవారం వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా డిఎస్పీ శివ నారా యణ స్వామి ఆధ్వ ర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పార్టీల నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఎటువంటి అవాంఛ నీయ సంఘటన జరగకుండా, వినాయకుడి విగ్రహాల ఏర్పాటుకు ముందస్తు పోలీసుల అనుమతి తప్పనిసరి అని, అనుమతి కొరకు ప్రత్యేక పోలీసు పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని,నమోదు చేసుకున్న అనంతరం పోలీసుల అనుమతి పొందిన తర్వాత ప్రతి వినాయకుడి మండ పానికి ఒక క్యూఆర్ కోడ్ కేటాయించడం జరుగుతుందని, మండపాల వద్ద మద్యం సేవించడం కానీ జూదం వంటి అసాంఘిక కార్య క్రమాలకు తావివ్వ కూడదని ఈ సందర్భంగా డిఎస్పి శివ నారాయణస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబు రావు,సి.ఐ నాగేంద్ర, ఎస్.ఐ రవి కుమార్, నాయకులు బీజేపీ కేశవరెడ్డి,గజ్జల రవీంద్ర రెడ్డి, నరసింహా గౌడ్, ఫయాజ్ అలీ, గజ్జల. సిద్దారెడ్డి, బావ,తాజుద్దీన్, బొర్ వెల్స్ రవి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నుండి వైసీపీలోకి చేరికలు..

రొళ్ళ మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా రొళ్ల మండలం జెడ్పీటీసీ,అనంతరాజు అధ్వర్యంలో హునిసేకుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నాగరాజు సోమవారం రోజు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్సిపి లో చేరడం జరిగినది. ఈ సందర్భంగా.. నాగరాజు మాట్లాడుతూ.. రొళ్ల మండలానికి చెందిన వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు వైసీపీ పార్టీలోకి ఆహ్వానం పలికినందుకు నాకు చాలా సంతోషంగా ఉందంటూ అదేవిధంగా వైసిపి తరఫున నా వంతు కృషి చేస్తూ చేయిస్తూ వైసీపీ పార్టీలో కొనసాగుతానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రొళ్ల మండల జడ్పిటిసి అనంతరాజు తో పాటు పలువురు వైసీపీ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మట్టి వినాయకులే పర్యావరణానికి మేలు



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం డివిడిబి ఎస్ చిన్మయ విద్యాలయలో మట్టి వినాయకులను తయారు చేసిన విద్యార్థులు మట్టి వినాయకులే పర్యావరణానికి మంచిదని చిన్నారులు తమ చిట్టి చేతులతో చేసిన గణేశుని చిన్ని విగ్రహాలు అద్భుతం అనిపించాయి, పిల్లలు వారిలోని నైపుణ్యాన్ని ఎంతో సృజనాత్మకతని మేళవించి విగ్రహాలను తయారు చేశారు, వాటిని ఒకచోట ఉంచడంతో చాలా చక్కగా అనిపించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఇన్చార్జెస్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి.. ఎస్ఐ

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలకు మండ పాల ఏర్పాటుకు పోలీసు వారి అను మతి తప్పనిసరిని ఎస్సై మక్బుల్ భాష తెలిపారు. సోమవారం ఉదయం పోలీస్ స్టేషన్ ఆవరణంలో మండపాల నిర్వా హకులు, ప్రజలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రజలు ఘనంగా జరుపు కోవాలని, ఎటువంటి వాగ్వాదాలకు చోటు ఇవ్వకుండా సోదర భావంతో జరుపు కోవాలని తెలిపారు. సమా వేశంలో తహసిల్దార్ ఖాన్, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించాలి

పరిగి మేజర్ న్యూస్:పరిగి మండలంలో పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి సోమవారం ఉద్యోగ నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డప్ప, విజయభాస్కర్ గారికి వినతిపత్రం అందజేశారు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకే ఉన్నతాధికారుల నుండి పారిశుధ్యం పనులు పర్యవేక్షించుటకు ఐ విఆర్ఎస్ కాల్స్ పేరుతో కార్యాలయ వేళలు లో కాకుండా ప్రతిరోజు ఉండడం స్వామిత్వ పేరుతో ప్రతి ఇంటింటా సర్వే నిర్వహించుటకు ఇతర అధికారులు సహకరించకపోగా సచివాలయం నిర్వహణ ఆర్థిక భారంతో కూడిన అంశం కావడంతో వివిధ రకాల సర్వేలు చేయించడం ఒకే సమయంలో అన్ని పనులు చేయమనడం తదితర సమస్యలు ఉద్యోగ నిర్వహణలో మానసిక ఒత్తిడికి గురై ఇబ్బందులు పంచాయతీ కార్యదర్శులపై మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. భాస్కర్ రెడ్డి ఆదినారాయణ అరుణ రమేష్ ఆనంద్ కుమార్ తిప్పన్న వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన కోసం స్థలాన్ని గుర్తించాలి..

## సీఎం పర్యటన కోసం ఎస్కే యూనివర్సిటీ వద్ద, రాప్తాడు మండల కేంద్రం వద్ద వద్ద స్థల పరిశీలన

### – జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సెప్టెంబర్ మొదటివారంలో అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో సీఎం పర్యటన కోసం స్థలాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. సోమవారం సీఎం పర్యటన కోసం అనంతపురం పరిధిలోని ఎస్కే యూనివర్సిటీ వద్ద (అనంతపురం – కదిరి జాతీయ రహదారి పక్కన), రాప్తాడు మండల కేంద్రం వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులు స్థల పరిశీలన చేశారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనే వీలుగా అనంతపురం పట్టణానికి దగ్గరలో మరికొన్ని చోట్ల అవసరమైన



స్థలాన్ని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశులు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల తహసీల్దార్లు మోహన్ రావు, విజయకుమారి, ఎస్సై విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# "మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం"



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురంలో గల పాంచజన్య పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసే కార్యక్రమమును పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు గ కరెస్పాండెంట్ నందకుమార్ ప్రారంభించారు. విద్యార్థులు వివిధ ఆకృతులతో 50 వినాయక విగ్రహాలను రూపొందించారు. పాఠశాల అధ్యక్షులు తల్లిదండ్రులకు పుర ప్రజలకు విగ్రహాలను అందజేస్తూ మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదాన్ని అందరితో చెప్పించారు. మన అందరి ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ పైనే ఆధారపడి ఉందని. మనదేశ సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రకృతి సంపద పైనే ఆధారపడి ఉందనీ. శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతున్నాం మనం. వినాయక విగ్రహాలను మట్టితో కాకుండా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్రమాదకరమైన రసాయనిక పదార్థాల రంగులను కలిపి చేయడమే కాకుండా "నిమజ్జనం "పేరుతో చెరువులలో, నదులలో, కుంటలలో వేసి నీటికాలుష్యం, వాయు కాలుష్యం చేసి జల, వృక్ష జాతులకు కొత్త వ్యాధులు సంక్రమింపజేస్తున్నారు. దయచేసి ఇకనుండి అయినా మట్టి వినాయకులను పూజించండి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయిత్రి , ఏ ఒ భాస్కర్ , సూపరింటెంట్ విజయేంద్ర, శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎరువుల షాపులు ఆకస్మిక తనిఖీ



అమరాపురం మేజర్ న్యూస్ : రైతులకు అధిక ధరలకు యూరియా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ లక్ష్మీనరసింహ మరియు మండల వ్యవసాయ అధికారి మంజునాథ్, ఎస్సై ఇషాక్ బాషా హెచ్చరించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని బి వెంకటాచల గుప్తా ఫర్టిలైజర్స్ మరియు అంజనాద్రి ఫర్టిలైజర్స్ ఎరువుల షాపులను ప్రత్యేకంగా తనిఖీ నిర్వహించారు. అలానే మిగతా ఎరువుల దుకాణాలను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు రసాయనిక ఎరువులు, మందుల స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, మరియు గోడౌన్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే యూరియాను విక్రయించాలని దుకాణాల యజమానులను ఆదేశించారు. కొంతమంది డీలర్లు యూరియా బస్తాలను దాచిపెట్టి, కృత్రిమ కొరతను సృష్టించి ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని తమకు ఆరోపణలు వస్తున్నాయని వారు తెలిపారు. "ఎవరైనా యూరియా బస్తాలను దాచిపెట్టి రైతులకు కృత్రిమ కొరత సృష్టిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రైతులు యూరియా కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూసుకోవాలని వారు దుకాణాల యజమానులకు సూచించారు.

# పార్టీకి పనిచేసిన నాయకులను గుర్తిస్తాం..

### – మంత్రులు టీజీ భరత్, సవిత..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** వైకాపా ప్రభుత్వ పాలనలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పనిచేసిన నాయకులను గుర్తిస్తామని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన నాయకులను, గ్రామస్థాయి కార్యకర్తలను గుర్తించడం జరుగుతుందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియలో భాగంగా సోమవారం నిర్వహించిన సమావేశానికి మంత్రి టీజీ భరత్ తో పాటు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హిందూపురం పార్లమెంటు సభ్యులు పార్థసారథి, ఎమ్మెల్యేలు పల్లె సింధూర, కందికుంట వెంకటప్రసాద్, పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల




తిప్పేస్వామి, ధర్మవరం నియోజకవర్గం సమన్వయ కర్త పరిటాల శ్రీరామ్ తో పాటు వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ కార్యకర్తల కష్టంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఏడాదిలోపే అమలు చేయడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని మంత్రి సవిత పేర్కొన్నారు. పార్లమెంట్ పార్టీ కమిటీల ఏర్పాటు కోసం నియమించిన త్రిష కమిటీ సభ్యులు మంత్రి టీజీ భరత్, దేవినేని ఉమామహేశ్వరరావు, మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డిల వద్ద పలువురు నాయకులు పలు సమస్యలను ప్రస్తావించారు. పార్లమెంటు అధ్యక్షుని స్థాయి నుంచి కింది స్థాయి వరకు పార్టీ కోసం కష్టపడిన వారికి పదవుల దక్కాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు కార్యకర్తలకు రాష్ట్ర కమిటీ లో స్థానం కల్పిస్తే వారికి తమ సంపూర్ణ మద్దతు అందజేస్తామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి అండగా నిలబడి పనిచేస్తున్న కార్యకర్తల రుణం ఎన్నటికి తీర్చుకోలేనిదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. గత పాలనలో తెలుగుదేశం పార్టీపై అనేక అక్రమ కేసులు పెట్టినప్పటికీ వాటికి భయపడకుండా పార్టీ విజయమే ధ్యేయంగా కార్యకర్తలు పని చేశారన్నారు. జిల్లా కమిటీ ఎంతో పారదర్శకంగా అన్ని కులాలకు ప్రాధాన్యత కల్పించేలా పార్టీ అధిష్టానం జిల్లా అధ్యక్షుడితో పాటు కార్యవర్గ సభ్యులను ఎంపిక చేస్తుందని ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

# సజావుగా పోలీస్ కానిస్టేబుళ్ల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ

### – జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో కానిస్టేబుల్ ఉద్యోగానికి జరిగిన వివిధ పరీక్షల యందు ఉత్తీర్ణత పొంది కానిస్టేబుల్ ఉద్యోగాలను (సివిల్ మరియు ఏపీఎస్పీ) సాధించిన అభ్యర్థులందరికీ ఈరోజు జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ.జగదీష్, ఆధ్వర్యంలో డిపిఓ, సిబ్బందితో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కార్యక్రమం, నిర్వహించారు.

జిల్లాలో సివిల్ , ఏపీఎస్పీ విభాగాలకు ఎంపికైన మొత్తం 488 మంది అభ్యర్థులు వెరిఫికేషన్ ప్రక్రియకు హాజరవ్వాల్సి ఉండగా 470 మంది అభ్యర్థులు ఈరోజు హాజరయ్యారు. 18 మంది అభ్యర్థులు ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరు కాలేదు.. సివిల్ – 278 మంది గాను 266, – 210 మందికి గాను 204 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. ఈ వెరిఫికేషన్ ప్రక్రియ కోసం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు మొత్తం 10 కౌంటర్లు ఏర్పాటు చేశారు,అభ్యర్థుల విద్యార్హతలు, క్రీడా సర్టిఫికెట్లు, కేటగిరీకి సంబంధించిన ధ్రువపత్రాలు సహా అన్ని అవసరమైన పత్రాలను సక్రమంగా పరిశీలిస్తున్నట్లు, జిల్లా ఎస్పీ, తెలిపారు. అభ్యర్థుల భవిష్యత్ ఉద్యోగ జీవితానికి ఈ ధ్రువపత్రాల పరిశీలన అత్యంత ముఖ్యమని, పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగుతున్నదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.



# అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నీ

- 6వ రోజు ఉత్కంఠభరితంగా పోటీలు



**శ్రీసత్యసాయిజిల్లా మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఆర్డీటి మైదానంలో సోమవారం జరిగిన అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ఆరవ రోజు పోటీలు ఉత్కంఠభరిత వాతావరణంలో సజీవంగా సాగాయి. ప్రేక్షకులు కేరింతలు కొడుతూ ఉత్సాహంగా హర్షధ్వానాలు చేస్తూ ప్రతి బౌండరీ, ప్రతి వికెట్‌ను ఆస్వాదించారు. జరిగిన మూడు పోటీల్లో ఆరు జట్లు తమ ప్రతిభను ప్రదర్శించి, ఆటపట్ల ఉన్న అంకితభావాన్ని చూపించాయి. రోజు తొలి మ్యాచ్‌లో డ్రాగన్-లెవెన్స్ జట్టు, సునామీ వారియర్స్ పై దూకుడైన ఆటతీరు ప్రదర్శించి 47 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌ను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు జింక రామాంజనేయులు టాస్ వేయడం ద్వారా ప్రారంభించారు. డ్రాగన్-లెవెన్స్ ఆటగాళ్ల సమష్టి కృషి, దూకుడు బ్యాటింగ్ మరియు క్రమబద్ధమైన బౌలింగ్ ఈ విజయానికి ప్రధాన కారణమయ్యాయి. రెండవ మ్యాచ్‌లో బీడీపీ యూత్ సూపర్ కింగ్స్ జట్టు, ఎలెవన్ సోల్జర్స్ పై పోటీపడి అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో బీడీపీ యూత్ సూపర్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌ను బీజేపీ నాయకులు చిన్న లింగమయ్య మరియు గంగాధర్ టాస్ వేసి ప్రారంభించారు. సూపర్ కింగ్స్ జట్టు క్రీడాకారులు బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ సమన్వయం చూపుతూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

మూడవ మ్యాచ్‌లో దంపెట్ల కింగ్స్ జట్టు, మాన్స్టర్స్-లెవెన్స్ పై ఆధిపత్యం చెలాయించి 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌కు టాస్ వేయడం ద్వారా బీజేపీ నాయకులు తిరుపతయ్య మరియు వెంకటేష్ జట్లకు ఉత్సాహం నింపారు. దంపెట్ల కింగ్స్ ఆటగాళ్ల సమర్థవంతమైన బౌలింగ్, చాకచక్యమైన బ్యాటింగ్ జట్టును విజయతీరాలకు చేర్చాయి. రోజంతా జరిగిన ఈ ఉత్కంఠభరిత పోటీల్లో తమ ప్రతిభను ప్రతిభావంతంగా ప్రదర్శించిన క్రీడాకారులు ప్రత్యేక గుర్తింపు పొందారు. డ్రాగన్-లెవెన్స్ జట్టు నుండి ప్రతాప్ రెడ్డి, బీడీపీ యూత్ సూపర్ కింగ్స్ నుండి అవినాష్, దంపెట్ల కింగ్స్ నుండి వినయ్ తమ తమ మ్యాచుల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను అందుకున్నారు. వీరికి బీజేపీ నాయకులు జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలిపారు.అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2లో ఆరవ రోజు పోటీలు అద్భుతంగా ముగియగా, రాబోయే రోజులలో మరిన్ని రసవత్తరమైన మ్యాచులు జరగనున్నాయి. అభిమానులు మరింత ఉత్కంఠభరిత క్షణాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జింక రామాంజనేయులు, పోతుకుంట రాజు, కోచ్ రాజశేఖర్, కోచ్ పృధ్వి, చిన్న లింగమయ్య, గంగాధర్, సోమ్లా నాయక్, తిరుపతయ్య, దుంపెట్ల వెంకటేష్, గోవింద్ కుమార్, నరేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# గణేశుడి మండపాల అనుమతికి ఏకగవాక్ష విధానం

**తాడిమరి ,మేజర్ న్యూస్** గణపతి మండపాల ఏర్పాటుకు సంబంధించి నిర్వాహకులకు అన్ని రకాల అనుమతులు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏకగవాక్ష సింగిల్ విండో విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి సులభతరం చేసింది గతంలో జీవీఎంసీ అగ్నిమాపక విద్యుత్ పోలీస్ శాఖల నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవాల్సి ఉండేది. దీంతో నిర్వాహకులు అన్ని శాఖల కార్యాలయాలకు తిరిగేవాళ్లు ప్రస్తుతం ఆ విధానాలకు స్వస్తిపలికి ఆన్లైన్లో నమోదు చేసుకుంటే ఆయా శాఖల అధికారులే నేరుగా పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారు భద్రత అదృష్ట ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. నిర్వాహకులు ఆధార్ కార్డు పూర్తి వివరాలతో సచివాలయాల్లో లేదా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచు .

దరఖాస్తు విధానం ఇలా మండపం ఏర్పాటు చేయాలనుకునేవారు కమిటీ సభ్యుల వివరాలు ప్రదేశం ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది. విగ్రహంతో పాటు మండపం ఎత్తు విగ్రహాన్ని ఏరోజు పెడతారు నిమజ్జనం ఎక్కడ చేస్తారు ఏ సమయంలో చేస్తారు ఏ వాహనములో తరలిస్తారు తదితర వివరాలను https://ganeshutsav.net లో నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలి అన్ని శాఖలు కలిపి ఒక బృందంగా ఏర్పడి మండపం ఏర్పాటు చేసుకున్న ప్రాంతాన్ని పరిశీలిస్తాయి మండపానికి సంబంధించిన నిబంధనలన్నీ కచ్చితంగా ఉంటే అనుమతిస్తారు. అనంతరం https://ganeshutsav.net అప్లికేషన్ స్టేటస్ లో వెబ్సైట్లో మీ ఫోన్ నెంబర్ ఎంటర్ చేసి నిరభ్యంతర బంధం పొందవచ్చు పాటించాల్సిన నిబంధనంతో కూడిన క్యూఆర్ కోడ్ ఉత్సవ మండపంలో ఉంచాలి. ఏవైనా తనిఖీలు చేసేందుకు అధికారులు వస్తే దాన్ని చూపించాల్సి ఉంటుంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు** భద్రత కమిటీ సభ్యులు రాత్రులు మండపాల వద్దనే ఉండాలి. మండపాల వద్ద ఎక్కువ శబ్దం వచ్చే స్పీకర్లను ఉపయోగించరాదు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి గణనాథుడి నిమజ్జనం చేసే రూట్ మ్యాప్ ను ముందుగా పోలీసులకు తెలియజేయాలి.

# పేదలకు ఉచిత కంటి వైద్యం అందిస్తా..

- రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి సంకారపు నరసింహులు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేదలకు ఉచిత కంటి వైద్యమును అందించడం జరుగుతుందని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీలో గల మధు కంటి వైద్యశాల పక్కన గల స్వగృహంలో నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా పట్టణంలోని వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నేత్రదానంపై పలు విషయాలను వారు తెలియజేశారు. అంతేకాకుండా నేత్రదానంపై స్లైడ్స్, వీడియోల ద్వారా వివరాలను కూడా తెలియజేశారు. అనంతరం డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ అన్ని దానముల కన్నా నేత్రదానం ఎంతో ముఖ్యమైనదని, ఈ నేత్రదానం తోనే ఇరువురికి కంటి వెలుగును ప్రసాదించవచ్చునని తెలిపారు. అంతేకాకుండా కంటిపట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తప్పనిసరిగా వహించాలని తెలిపారు. చనిపోయిన తర్వాత కళ్ళను దానం చేస్తే ఆ రెండు కళ్ళను నల్ల గుడ్డుపై ఉన్న పువ్వు పోయి అందత్వంతో బాధపడే వారికి అమర్చితే ఇద్దరికీ కంటిచూపు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేత్రదాన విషయాలపై స్వచ్ఛంద సంస్థలు మరింత ముందుకు వస్తూ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా, స్ఫూర్తిగా ఉండాలని తెలిపారు. వ్యక్తి చనిపోయిన 6గంటల లోపే నేత్రదానం చేయాలని తెలిపారు. సేకరించిన కళ్ళను అవసరమైన వారికి ఉచితంగా అమర్చడం జరుగుతుందని తెలిపారు. నేత్రదానానికి అన్ని వయసుల వారు అర్హులేనని చెప్పారు. అంతేకాకుండా కంటి శుక్లాం, చక్కెర వ్యాధి గ్రస్తులు, ఆపరేషన్ చేయించుకున్న వారు కూడా కండ్లను దానం చేయవచ్చునని తెలిపారు. అతి ముఖ్యమైన విషయంలో పచ్చకామర్లు, ఎయిడ్స్, క్యాన్సర్, పిచ్చికుక్క కాటువలన మరణించిన వారి కళ్ళు నేత్రదానానికి పనికిరావు అని స్పష్టం చేశారు. కావున స్వచ్ఛంద సేవా సంస్థ వారు తమ అనుకూలమైన ప్రాంతాలలో నేత్రదానంపై పూర్తి అవగాహన కల్పించాలని వారు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని డాక్టర్ నరసింహులు నిర్వహించడం పట్ల స్వచ్ఛంద సేవా సంస్థ వారు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వదీప సేవా సంఘం, లయన్స్ క్లబ్, యువర్ ఫౌండేషన్, రోటరీ క్లబ్ వచ్చిందా సేవా సంస్థలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆర్డీటికి కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరించాలి




**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** ఆర్డీటి అభిమాన సంఘం అద్వర్యంలో సోమవారం ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డీటి సంస్థ గత 56సంవ త్సరాల నుండి ఉమ్మడి అనంతపురం జిల్లా లలో విద్య వైద్య మహిళా సాధకారిత వికలాగుల సాధకారిత పర్యావరణ పరిరక్షణ వంటి వాటికోసం అనేకసంక్షేమ కార్యక్రమాలను చేస్తూ ముఖ్యగా అనగారిన వర్గాల అదివృద్ధి కోసం ఎంతో కృషి చేసింది ఇన్ని కార్యక్రమాలు చేయడానికి విదేశీ నిధులు ముఖ్యకారణం కానీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏ అనుమతి ఇవ్వకపోవడంవలన రావలసిన ఫండ్స్ రాకపోవడంవలన వేల పేదకుటుంబాలు నడిరోడ్డున పడుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ నారాయణస్వామీ సీబీటి స్ రామకృష్ణ సుదర్శనం , ఏపీ రైతుసంఘం జిల్లా వర్కిగ్ ప్రసిడెంట్ కమతం కాటమయ్య, సాకే రామకృష్ణయ్య, దళిత హక్కుల పోరాట సమితి బండల వెంకటే, ష్ సీపీఐ మొదలగు వారు ఉద్యమం చేయడం జరిగింది. అనతరం వారు తాసిల్దార్ బాస్కర్ రెడ్డికి వినతిపత్రం అందజేసారు.


## తొలగించిన దివ్యాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలి

- వైకాపా జిల్లా దివ్యాంగుల విభాగ అధ్యక్షుడు ఉపేంద్ర గౌడ్



**యాడికి, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం నందు సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం తొలగించిన దివ్యాంగుల పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ వైకాపా జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు ఉపేంద్ర గౌడ్ కలెక్టర్ వినోద్ కుమార్ నకు వినతి పత్రం అందజేశారు. జీవన ఉపాధి కోల్పోయే విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో దాదాపు లక్ష దివ్యాంగుల పెన్షన్లు తొలగించడం బాధాకరమన్నారు. ఉపేంద్ర గౌడ్ మాట్లాడుతూ దివ్యాంగులు పెన్షన్ తొలగింపు వల్ల వారు తీవ్ర ఆర్థిక సంక్షోభానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం, అనంతపురం నియోజకవర్గాల వికలాంగుల విభాగ అధ్యక్షులు కురుబ పాతలింగ, ఆంజనేయులు, వడ్డే ఆంజనేయులు, కాలేస్, కె ఫక్రుద్దీన్ దివ్యాంగులు పాల్గొన్నారు.

## చెరువులో జారిపడి బేల్దారి మృతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చెరువులో జారిపడి సాకే రామాంజనేయులు (43) అనే బేల్దారి ఆదివారం రాత్రి సమయంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా వన్ టౌన్ పోలీసులు మాట్లాడుతూ మృతుడు వైయస్సార్ కాలనీలో నివాసము ఉంటున్నాడని, అమ్మ సాయి నగర్ లో ఉండటం వలన తన పని ముగించుకొని అమ్మ ఇంట్లో ఉండి, సాయంకాలపు సమయంలో మరుగుదొడ్డికి చెరువు దగ్గరికి వెళ్ళాడు. అనుకోకుండా జారి పడడంతో, రాత్రి ఎవరు గమనించలేకపోయారు. చివరకు కుటుంబ సభ్యులు, స్థానికులు గమనించడంతో మృతి చెందిన వ్యక్తిని గుర్తించారు. తదుపరి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## అక్రమ బ్లాస్టింగులను అరికట్టండి

అధికారులకు విన్నవించిన బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:**ఎలాంటి అనుమతులు లేకుండా ఐరన్ ఓర్, మరియు వైట్ స్టోన్ క్రషర్లలో ఇష్టారాజ్యంగా చేస్తున్న బ్లాస్టింగుల ద్వారా పరిసర గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కావున అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి అక్రమ బ్లాస్టింగులు, మైనింగ్ అక్రమ రవాణా ను అరికట్టాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. అక్రమంగా మైనింగ్ తరలిస్తున్న ఫోటోలను ఆయన విడుదల చేశారు. డి.హీరేహాళ్ మండలం, జాజరకల్లు గ్రామ పంచాయితీ పరిధిలోని ఎల్పీఎం నెం: 147, సర్వేనెంబర్ 294లో ఎలాంటి అనుమతులు లేకపోయినా విచ్చల విడిగా మైనింగ్ ను తవ్వి, తరలిస్తున్నారని ఆరోపించారు. కావున అధికారులు స్పందించి క్వారీలు, క్రషర్లలో అక్రమ బ్లాస్టింగులు అక్రమ రవాణా ను ఆపాలని, లేని పక్షంలో బీఎస్పీ ఆద్వర్యంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## వినాయకుని పూజకు ఉపయోగించే

# 21 రకాల పత్రాలు, ఔషధ గుణాలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

వినాయక చవితి, భారతీయుల అతి ముఖ్యమైన పండుగలలో ఇది ఒక పండుగ. ఈ పండుగను బాద్రపద మాసము శుక్ల చతుర్థి హస్త నక్షత్రం రోజున జరుపుకుంటారు. వినాయక ప్రతిమను రూపొందించ డానికి కేవలం కొత్త మట్టినే ఎంచుకోని దానితో ప్రతిమ ను చేయాలి.తర్వాత దానికి 21 రకాల పత్రాలతో పూజ చేయాలని శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు.





డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి
అసోసియేట్ డీన్
శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాల
అనంతపురం



డాక్టర్. ఎల్. నాగిరెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్
పర్యావరణ శాస్త్ర విభాగం
శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాల
అనంతపురం

## సిద్ధి వినాయక పూజ పత్రాలు



**మాచిపత్రి (దవనం )** : ఇది మం చి సువాసన గల పత్రి. దీన్ని దద్దుర్లు, తలనొప్పి, వాత నొప్పులు, మధుమేహం, ఉబ్బసం, మూర్ఛ వ్యాధుల నివారణకు వాడతారు.

**బృహతిపత్రి (వాకుడు )**



ఈ మొక్కని గొంతు నొప్పి,దగ్గు, జలుబు, జ్వరం, మూత్రవ్యాధులు, నేత్రవ్యాధుల నివారణకు వాడతారు.



**.బిల్వపత్రం (మారేడు )**


ఈ మొక్కను జిగట వీరేచనాలు, జ్వరం, మధుమేహం, కామెర్లు, నేత్రవ్యాధులు, రక్తహీనత, పగుళ్ళు, గాయాలు మానడానికి వాడతారు.

**దుర్వయుగ్మము (గరిక )**



ఇది గాయాలు మానడానికి, చర్మవ్యాధుల నివారణకు,మొలల నివారణకు వాడతారు.

**దత్తూరపత్రం (ఉమ్మత్త )**



ఈ మొక్కను ఉబ్బసం, దగ్గు, శ్వాసకోస సమస్యలు, చర్మవ్యాధులు, కుక్కకాటు చికిత్సకి వాడతారు.

**అపమార్గ పత్రం (ఉత్తరేణి )**



దీన్ని దగ్గు, అస్తమాసమస్యలు తగ్గించడానికి, దంతాలు శుభ్రపరచడానికి వాడతారు.




**బదరి పత్రం (రేగు)**

ఈ మొక్కను చర్మ సమస్యలు, మలబద్ధకం,వీరేచనాల నివారణకు వాడతారు.

**చూతపత్రం (మామిడి)**




ఈ మొక్కను నోటి దూర్వసనకి,చిగుళ్ల వాపు సమస్యలకు మామిడి ఆకు బాగా తగ్గిస్తుంది.మామిడి పండ్లలో బీటా కెరొటీన్ పుష్కాలంగా ఉంటుంది.ఇది అస్తమా నుండి ఉపశమనం కలిగిస్తుంది.



**కరవీర పత్రం (గన్నేరు)**

ఈ మొక్క వేరును, బెరడు గడ్డలు, పుండ్లు, గాయాలు తగ్గెందుకు వాడతారు.

**మరువక పత్రం (మరువము)**




ఈ ఆకులు సువాసనను వెదజల్లుతాయి. వీటి వాసన చూస్తే ఒత్తడి వెంటనే తగ్గుతుంది.



**శమి పత్రం (జమ్మి)**

నోటి సంబంధ వ్యాధులు తగ్గించడంలో జమ్మి ఆకులు బాగా పనిచేస్తాయి.

**విష్ణుక్రాంత పత్రం (నీలపుష్పి)**



ఈ మొక్క శాస్త్రీయ నామం : ఈ మొక్క నిద్రలేమి,దగ్గు, జ్వరం, వీరేచనాలు,కడుపునొప్పి మరియు గాయాలు మానడంలో బాగా సహాయపడు తుంది.



**సింధువార పత్రం (వావిలాకు )**

వావిలాకులు వేసి మరిగించిన నీటితో బాలింతలకు వాతారోగం కీళ్ల నొప్పులు బాగా తగ్గుతాయి.

**అశ్వత్థ పత్రం (రావి )**



చర్మ, ఉదర సమస్యలకు రావి ఆకు బాగా పనిచేస్తుంది.




**దాడిమా పత్రం (దానిమ్మ )**

దానిమ్మ రసం శరీరం మీద రాస్తే అలర్జీలు,కీటకాలు కుట్టినప్పుడు వచ్చే పొక్కులు, గాయాలు మానిపోతాయి. వాంతులు, విరేచనాలు అరికట్టడంలో దానిమ్మ ఆకులు బాగా సహాయపడతాయి.

**జాజి పత్రం (జాజి మల్లి )**



చర్మ రోగాలు,కామెర్లు, కండ్ల కలక,కడుపులో నులి పురుగులు తగ్గించడంలో జాజి ఆకులు వాడతారు.



**అర్జున పత్రం (తెల్ల మద్ది )**

రక్తం గుండెకు బాగా సరఫరా అవడానికి ఈ ఆకులు బాగా ఉపయోగపడతాయి అంతేగాక అల్సర్లు, మధుమేహం, దగ్గు,ఉబ్బసం,చర్మ వ్యాధుల నివారణకు ఈ ఆకులు బాగా సహాయపడతాయి.

**దేవదారు పత్రం(దేవదారు)**



ఇది చల్లని ప్రదేశాలు అనగా హిమాలయాలల్లో పెరుగుతుంది. ఈ మొక్క ఆకులను తెచ్చి ఆరబెట్టి తర్వాత ఆకులను నూనె లో వేసి కాచి చల్లార్చిన తర్వాత నూనె తలకు రాసుకుంటే మెదడు, కంటి సంబంధ వ్యాధులు బాగా తగ్గుతాయి.

**తులసి పత్రం (తులసి)**



ఇది రోగ నిరోధక శక్తిని పెంచి, రక్తాన్ని శుద్ధి చేస్తుంది.అంతేగాక జలుబు, దగ్గును నివారిస్తుంది.



**గణికా పత్రం (కామంచి )**

ఈ మొక్క పత్రాలు దగ్గు, జ్వరం, తలనొప్పి, అస్తమా, అతి మూత్ర వ్యాధి తగ్గించడం లో బాగా ఉపయోగపడుతాయి.

**ఆర్కపత్రం ( జిల్లేడు )**



జిల్లేడు చెట్టు గణపతి స్వరూపం.ఈ మొక్క ఆకులను నరాల బలహీనతకి , చర్మ వ్యాధుల నివారణకు వాడతారు.

## నీట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ర్యాంక్ సాధించిన రైతు బిడ్డ బోయతరుణ్



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ఎంబిబిఎస్ ప్రవేశాల కోసం జాతీయ, స్థాయిలో నిర్వహించే నీట్ పరీక్షల్లో రాష్ట్ర కోటా పరిధిలో మొదటి రౌండ్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో కళ్యాణదుర్గం మండ లం నారాయణపురం గ్రామానికి చెందిన బోయ భాగ్యమ్మ మల్లికార్జున దంపతుల నాలుగవ సంతానం అయినా బోయ తరుణ్ మంచి ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ సీట్ పేస్ కుప్పం మెడికల్ కాలేజ్ నందు సీటు సాధించాడు తొలి ప్రయత్నంలో త్రుటిలో చేజారిన ఎంబిబిఎస్ సీటును రెండోసారి ఒడిసి పట్టుకున్నాడు. బోయ తరుణ్ విజయవాడలోని శ్రీ చైతన్య కాలేజ్ గోశాల నందు గత సంవత్సరం నీట్ ఎంబిబిఎస్ కోసం ప్రయత్నం చేశాడు గత సంవత్సరం రాసిన నీట్ పరీక్షల్లో తృటిలో ఎంబీబీఎస్ సీటు చేజారింది. దీంతో పట్టుకోల్పోకుండా మరింత కృషితో పట్టుదలతో అదే చైతన్య కాలేజీ నందు లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్నాడు ఈ సంవత్సరం మరింత కష్టపడి ఈ విజయాన్ని అందుకున్నాడు. బోయ భాగ్యమ్మ మల్లికార్జునకు నలుగురు సంతానం గాక మొదటి ముగ్గురు అమ్మాయిలు బీటెక్ పూర్తి చేసి సాఫ్ట్ వేర్ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. తల్లిదండ్రులు వ్యవసాయం చేసి కష్టపడడం చూసినటువంటి పిల్లలు వారిని కష్టాల నుంచి గట్టెక్కించడం కోసం అహర్నిశలు కష్టపడి చదివారు. తల్లిదండ్రులు తాము పడుతున్న కష్టం పిల్లలు పడకూడదని నిరంతరం వారి కోసం శ్రమించి అప్పులు చేసి మరి వారిని ఉన్నత చదువులు చదివించారు.

## సింగాడి నాగమ్మకు నివాళిర్పించిన మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

### అండగా నేనుంటా అధైర్య పడవద్దు భరోసా ఇచ్చిన మెట్టు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : హీరేహాళ్ మండల కేంద్రానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు సింగాడి జగదీష్ తల్లి సింగాడి నాగమ్మ మృతి చెందిన విషయం విధితమే... ఈ నేప థ్యంలో సమాచారం అందుకున్న రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి సోమవారం సింగాడి నాగమ్మకు పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శిం చారు.. ఈ సందర్భంగా మెట్టు కుటుంబ సభ్యులను ఓదార్చుతూ అండగా నేను ఉన్నానంటూ మెట్టు భరోసా కల్పించారు.. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, మైనార్టీ నాయకుడు రామ్ తుల్లా, సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సందీప్ పటేల్, బూత్ కమిటీ అధ్యక్షుడు అంజిరెడ్డి, బీసీ తాలూక అధ్యక్షుడు తొండ వెంకటేశులు, శ్రీరామ్ రెడ్డి, హీరేహాళ్ సర్పంచ్ లక్ష్మి వన్నూరు స్వామి, సీనియర్ నాయకులు మురడి పద్మనాభరెడ్డి, సింగాడి మంజునాథ్, సింగాడి నాగరాజు, శివారెడ్డి,కల్యం చిత్రయ్య, హనుమంత్ రెడ్డి, గంగిరెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలని వినతి

### దివ్యాంగులకు పింఛన్లే ఆధారం - దివ్యాంగుల తాలూకా అధ్యక్షులు పాత లింగ



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఇటీవల వెరిఫికేషన్ పేరుతో రాష్ట్రంలో ఉన్న చాలామంది వికలాంగుల పెన్షన్లు తొలగించి, పుట్టుకతోనే అంగ అంగ వైకల్యంగా జన్మించిన మాకు పెన్షన్లే ఆధారంగా జీవిస్తున్నాం, అయితే రాష్ట్ర ప్రభుత్వం వెరిఫికేషన్ లో చాలామంది వికలాంగుల పెన్షన్లు తీసి వికలాంగుల కడుపుకోతకు రాష్ట్ర ప్రభుత్వం గురైందని తాలూకా వికలాంగుల సంఘం అధ్యక్షులు కురుబపాత లింగ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆదేశాల మేరకు వికలాంగులకు న్యాయం చేయడం కొరకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినత పత్రం అందించి, కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న దివ్యాంగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తాలూకా వికలాంగుల అధ్యక్షులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సరం లోపలే చాలా మంది వికలాంగుల పెన్షన్లు తొలగించి వికలాంగుల దుఃఖానికి రాష్ట్ర ప్రభుత్వం కారణమైందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తొలగించిన వికలాంగుల పెన్షన్ పునరుద్దించాలని వికలాంగుల సంఘంగా నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి, విజ్ఞప్తి చేశారు.

# రైతులను వంచించి సంబరాలా?

### కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన వైఎస్సార్సీపీ సమన్వయకర్త మెట్టు

రాయదుర్గం, మేజర్ న్యూస్: రైతు ప్రభుత్వం అంటూనే ఆ రైతులను నిట్టనిలువునా వంచించి సంబరాలు చేసుకోవడం. సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్సీ, వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పట్టణంలోని తన స్వగృహంలో సోమవారం ఆయన చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళు శివ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బషీర్, ప్రచార విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రామిరెడ్డి తో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఖరీఫ్ సాగుతో పాటు కణేకల్లు, బొమ్మనహాళ్, డి. హీరేహాళ్ మండలాల్లో సుమారు 36వేల ఎకరాల్లో హెచ్చెల్సీ ఆయకట్టు ఉందన్నారు. ఈ రైతులకు ఎకరాకు కనీసం రెండు బస్తాల యూరియా అవసరం ఉంటుందన్నారు. అవసరం దృష్ట్యా రైతులకు ఎరువులు సరాఫరా చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అలాగే ప్రభుత్వం ఏర్పడి 14 నెలల తరువాత అన్నదాత సుఖీభవ అంటూ కేవలం రూ. 5వేలు రైతుల ఖాతాల్లో జమ చేసి సంబరాలు చేయడం సిగ్గుచేటన్నారు. గత ఏడాదికి సంబంధించి రూ.14 వేలు, ఈ ఏడాది కి సంబంధించి 14 వేలు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అందించకుండా మోసం చేసిందన్నారు. అన్నదాత సుఖీభవ సంబరాల్లో భాగంగా కణేకల్లు మండలంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేస్తున్న సంబరాల ర్యాలీలో ఓ యువకుడిని ర్యాలీలోని ట్రాక్టర్ ఢీ కొనిందన్నారు. ఈ విషయం బయటకు పొక్కకుండా కేవలం రూ.10 వేలు ఇచ్చి మేనేజ్ చేసిన మాట వాస్తవం కాదా? ని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వంచించిన



విధానాన్ని రైతులు కూడా గమనంలో ఉంచుకోవాలని సూచించారు. అలాగే దివ్యాంగుల పింఛన్ లను తొలగించి ఈ కూటమి ప్రభుత్వం రాక్షసానందం పొందుతోందని ధ్వజమెత్తారు. జిల్లాలో సుమారు 9వేలు, రాయదుర్గం నియోజకవర్గంలో వెయ్యి వికలాంగుల పింఛన్లను తొలగించడం సమంజసమా? అని నిలదీశారు. అర్హత ఉన్న వికలాంగుల పింఛన్ తొలగిస్తే, వారి శాపం కూటమి నాయకులకు తగలక మానదన్నారు. ఏప్రిల్ 11న బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల్లో దొబ్బతిన్న వరి, మొక్కజొన్న, పత్తి పంటలను ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పరిశీలించారు. నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. నాలుగు నెలలు గడిచినా ఆ హామీకి దిక్కులేకుండా పోయిందని దుయ్యబట్టారు. పరిహారం దక్కుతందని ఎదురుచూస్తున్న రైతుకు నిరాశ తప్పలేదన్నారు. సత్వరం దేశానికి వెన్నెముక అయిన రైతులకు పరిహారం అందించాలని, అంగవైకల్యం తో నానా తంటాలు పండుతున్న దివ్యాంగులను కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు లేని పక్షంలో రైతులతోను, దివ్యాంగులతోను కలిసి విడివిడిగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, రాయదుర్గం టౌన్, రూరల్, డి.హీరేహాళ్, కణేకల్లు మండలాల కన్వీనర్లు మేకల శ్రీనివాసులు, రామాంజినేయులు, రవీంద్రనాథ్ రెడ్డి, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ ఆంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన పెన్షన్లను పునరుద్ధరించాలని కమిషనర్ కు వినతి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు సదరం సర్టిఫికెట్లలో రీ వెరిఫికేషన్ లో 40 శాతం కంటే తక్కువ అంగవైకల్యం ఉన్నదని, వారి పెన్షన్లను రద్దు చేస్తూ వందలాది మందికి నోటీసులు ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా వాటిని తిరిగి పునరుద్ధరించాలని గుంతకల్లు డివిజన్ కమిటీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి బి సురేష్, నాయకులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులు పింఛన్ మీదే ఆధారపడి జీవించుచున్న అనేకమంది పేదలు సెప్టెంబర్ నెల నుండి ఏ విధంగా జీవించాలని తీవ్ర మానసిక ఆందోళనకు గురై కూటమి ప్రభుత్వం మీద తీవ్ర నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, ఇక్కడే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 20,000 వేల పింఛన్లు, రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా లక్ష వికలాంగుల పెన్షన్లను అనర్హులుగా తెలుపుతూ రద్దు పరుస్తూ నోటీసులు ఇస్తుండడంతో రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు అందరూ రోడ్ల మీదికి వచ్చి ప్రభుత్వం మీద తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం జరుగుతున్నది. రద్దు చేసిన అర్హులైన వికలాంగుల పింఛన్లు అన్నిటిని పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయని తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ , డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్ , రామాంజనేయులు, సత్తార్, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రామ్ దాస్, భాష, నారాయణ, మస్తాన్, నాగార్జున, గోపి తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన దివ్యాంగుల పెన్షన్‌లను పునరుద్ధరించాలి

### - వైకాపా జిల్లా దివ్యాంగుల విభాగ అధ్యక్షుడు ఉపేంద్ర గౌడ్



యాడికి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం నందు సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం తొలగించిన దివ్యాంగుల పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ వైకాపా జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు ఉపేంద్ర గౌడ్ కలెక్టర్ వినోద్ కుమార్ నకు వినతి పత్రం అందజేశారు. జీవన ఉపాధి కోల్పోయే విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో దాదాపు లక్ష దివ్యాంగుల పెన్షన్లు తొలగించడం బాధాకరమన్నారు. ఉపేంద్ర గౌడ్ మాట్లాడుతూ దివ్యాంగులు తమ రోజూ వారి జీవితం కోసం పింఛన్ పైన ఆధారపడుతున్నారనీ, పెన్షన్ తొలగింపు వల్ల వారు తీవ్ర ఆర్థిక సంక్షోభానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలగించిన దివ్యాంగుల పెన్షన్ వెంటనే పునర్దించాలనీ, లేకుంటే భారీ ఎత్తున కలెక్టరేట్ ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం, అనంతపురం నియోజకవర్గాల వికలాంగుల విభాగ అధ్యక్షులు కురుబ పాతలింగ, ఆంజనేయులు, వడ్డే ఆంజనేయులు, కాలేస్, కె ఫక్రుద్దీన్ దివ్యాంగులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పింఛన్లలో ప్రభుత్వ ఆంక్షలు సరికాదు

### ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు టైగర్ వన్నూరు స్వామి



శెట్టూరు, మేజర్ న్యూస్ : పుట్టుకతోనే వికలాంగులైన వారి పింఛన్లను కూడా ప్రభుత్వం అనర్హుల చాటున రీ వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగుల పింఛన్లను తొలగించడం దుర్మార్గమైనదని ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు టైగర్ వన్నూరు స్వామి కూటమి ప్రభుత్వ విధానాలపై తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్లపై ఆధారపడి జీవిస్తున్న దివ్యాంగుల పింఛన్లు తీరుపై మండిపడ్డారు. సంవత్సరాల తరబడి పింఛన్లు పొందుతున్న వారు సదరం సర్టిఫికెట్లు 80% వరకు ప్రత్యేక ప్రతిభావంతులుగా గుర్తించిన వైద్యులు నేడు అదే వ్యక్తులకు 30 నుంచి 40% మాత్రమే వికలత్వశాతం ఇవ్వడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం వికలాంగుల పింఛన్లను కుదించడానికేనని పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలతో మంచాన పడిన ఇతరుల సహాయం లేనిదే బయటకు వెళ్లలేని వారి పింఛన్లు తొలగించడం అనేక ఆంక్షలు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులకు యథావిధిగా పింఛన్లు కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు కొత్తగా ఒక్క దివ్యాంగునికి కూడా పింఛన్ మంజూరు చేయకుండా ఉన్నవాటినే రద్దు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. దివ్యాంగులలో అర్హత లేకున్నా పింఛన్ పొందుతున్న వారున్నారని చంద్రబాబు చెబుతున్నారని అటువంటి వారిని తొలగిస్తే హర్షిస్తామని అన్నారు. పింఛన్ రద్దయిన వారు గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటినుండి పింఛన్ పొందుతున్నారని విషయాన్ని గుర్తించాలని అన్నారు. జగనన్న అధికారంలో ఉండగా పింఛన్ పొందుతున్న ఏ ఒక్కరిని తొలగించలేదని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వెరిఫికేషన్ చేయకుండానే వికలత్వ పరీక్షలు పూర్తి చేసినట్లు తప్పుడు నివేదికలు అందజేశారన్నారు. ప్రభుత్వ వైద్యులచే రద్దయిన దివ్యాంగుల వికలత్వాన్ని పరిశీలించి తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## గంగవరం గ్రామంలో ముగ్గురికి ఉపాధ్యాయ ఉద్యోగాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగవరం గ్రామంలో సయ్యక్ హుస్సేన్ పీరా, వడ్డే నాగభూషణ, మానసవీణ ముగ్గురు ఉపాధ్యాయుల ఉద్యోగాలు సంపాదించుకున్నరు. వివరాల్లోకి వెళితే హుస్సేన్ పేరా ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న నూర్ మహమ్మద్ ముంతాజ్ కుమారుడని ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తూ, కుటుంబ కష్టాల సమయంలో కూలి పనులు చేస్తూ కష్టపడి చదువుకొని డీఎస్సీలో 13వ ర్యాంకు సంపాదించి స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఉద్యోగానికి ఎంపిక అయ్యాడు. కష్టపడిన దానికి ఫలితం దక్కిందని తెలిపారు. రైతు వెంకటేశులు, లక్ష్మీదేవి కుమారుడు వడ్డే నాగభూషణ ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న పట్టుదలతో చదివే 83.7 మార్కులతో 5వ ర్యాంక్ సాధించి స్కూల్ అసిస్టెంట్ బయాలజీ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించాడు. సచివాలయ ఉద్యోగిగా పనిచేస్తున్న మానసవీణ, భర్త చంద్రశేఖర్ కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నాడు, భర్త ఇచ్చిన సూచనలతో ఎస్ఏ పీడీగా ఉద్యోగం సంపాదించింది. గ్రామంలో ముగ్గురికి ఉద్యోగాలు రావడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తూ అభినందనలు తెలియజేశారు.



# కోడిగుడ్ల వినియోగాన్ని పెంచాలి..

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్..

పుట్టపర్తి,మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో కోడిగుడ్ల వినియోగం పెరగాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అన్నారు. సోమవారం డిఆర్డీఏ కార్యాలయ వద్ద జిల్లా కలెక్టర్ గుడ్డు బండి పంపిణీ కార్యక్రమంలో భాగంగా 10 మందికి గుడ్డు బండ్ల లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కోడిగుడ్ల ప్రయోజనం గురించి తెలిపి, వినియోగాన్ని పెంచాలన్నారు. పథకం వివరాలు: లబ్ధిదారులకు రూ.35, 000/- విలువైన గుడ్డు బండిని అందించడం జరుగుతుందని, రూ.15,000/- విలువైన పాత్రలు, పంపిణీ చేయబడిన బండికి మొత్తం విలువ రూ.50,000/- %+గా%తో సహా ఈ బండి ద్వారా వివిధ గుడ్డు వంటకాలను తయారు చేసే వస్తువులు అందించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి జిల్లాలో కొన్ని బండ్లను అందించడం ద్వారా ఈ ప్రాజెక్ట్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించబడుతుందని అన్నారు. ప్రారంభ దశలో ఎంపిక చేసిన కొన్ని జిల్లాల్లో ట్రయల్ ప్రాతిపదికన బండ్లను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతిస్పందనను బట్టి దీనిని అన్ని ప్రాంతాలలో విస్తరించడం జరుగుతుందన్నారు.

**గుడ్డు వంటకాలు** : ఎ) బిడికించిన గుడ్లు బి) గుడ్డు ఆమ్లెట్ సి) గుడ్డు కర్రీ డి) గుడ్డు ఫ్రైడ్ రైస్ ఇ) గుడ్డు శాండవిచ్ ఎఫ్) గుడ్డు బోండా.శ్రీ సత్యసాయి జిల్లా మొదటి దశలో 10 యూనిట్లు లభించాయని, 2వ దశలో మరో 30 ఎగ్ కార్ట్ బండ్ల కోసం ప్రపోసల్ పంపడం జరిగిందన్నారు. డిఆర్డీఏ పిడి నరసయ్య, ఏ ఎం కె సత్యనారాయణ పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలకు నియమాలను పాటించండి

## – పట్టణ సిఐ నగేష్ బాబు



మడకశిర, మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా వినాయక ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరి విగ్రహ ఏర్పాటు వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని పట్టణ సిఐ నగేష్ బాబు ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక విగ్రహాన్ని ఏర్పాటు కోసం నిర్వాహకులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. విగ్రహం ఏర్పాటు స్థలం, విగ్రహ ఎత్తు అదేవిధంగా కమిటీ సభ్యుల వివరాలు వారి ఫోన్ నెంబర్లను నమోదు చేయాలన్నారు. కమిటీలో కనీసం 5 మంది సభ్యులు ఉండాలన్నారు. ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలు తమ స్టేషన్ వెబ్ సైట్ లోకి రాగానే ఆ వివరాలను పరిశీలించి ఆమోదించడం జరుగుతుందన్నారు. ఆన్లైన్ నమోదుకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటివరకు స్టేషన్ వెబ్సైట్లోకి ఆన్లైన్ ద్వారా 32 అప్లికేషన్లు వచ్చాయని, వాటిని ఆమోదించడం జరిగిందన్నారు. ఆమోదించిన అప్లికేషన్లకు బార్ కోడ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. బార్ కోడ్ ఉన్న పత్రాలను మండపంలోని విగ్రహం వద్ద ఏర్పాటు చేసుకోవాలని తద్వారా పోలీసులు మండపం వద్దకు వచ్చినప్పుడు గూగుల్ స్కానర్ ద్వారా అప్లికేషన్ వివరాలను ప్రతిరోజు చెక్ చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని సిఐ నగేష్ బాబు సూచించారు.

# అనంతలో విషాదం.



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారి కాలనీలో నివాసముంటున్న శ్రీరాములు గత 20 సంవత్సరాలుగా వైవాహిక జీవితంలో పిల్లలు లేరని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మరోవైపు సుమారు 5 లక్షల వరకు అప్పులు ఉన్నట్లు సమాచారం చేసిన అప్పు తీర్చలేక, వడ్డీలు కట్టలేక తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న నాలుగో పట్టణ,పోలీసులు. కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు బాడిని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

# టిడిపి సీనియర్ నాయకుడు మృతి

అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని చికిరేవులపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు బయారెడ్డి (72ఈ మృతి చెందాడు. కొంత కాలంగా అనారో గ్యంతో ఉంటూ సోమ వారం నాడు తమ నివాసంలో మృతి చెందాడని బంధు వులు తెలిపారు. మృతుడు బయారెడ్డి టిడిపి పార్టీకి సేవలు అందించాలని, స్టోర్ డీలర్ గా మంచి గుర్తిం పు పొందాడని, ప్రతి ఎన్నికలలోనూ తమ వంతు కుటుంబ సభ్యులతో కలిసి అన్ని కార్యక్రమాల్లో ముందుండే మనిషిని తెలుగుదేశం పార్టీ కోల్పోవడం చాలా దురదృష్టకరమన్నారు. మృతిని కుటుంబ సభ్యులకు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయ కులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పెన్షన్ల నిలుపుదలపై కలెక్టర్ కార్యాలయంలో ఆందోళనకు దిగిన వికలాంగులు..

## – రెండు వర్గాలుగా ఆందోళన చేపట్టిన వికలాంగుల బృందం..



**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో భారీ స్థాయిలో వికలాంగుల పెన్షన్లను నిలుపుదల చేస్తూ నోటీసులు జారీ చేయడంపై వికలాంగులు కలెక్టర్ కార్యాలయంలో ఆందోళనకు దిగారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వికలాంగులు పెద్ద సంఖ్యలో పుట్టపర్తికి తరలి వచ్చారు. ఎనుములపల్లి సర్కిల్ నుంచి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడానికి కొంతమంది వికలాంగులకు మాత్రమే పోలీసులు అనుమతి ఇచ్చారు. మొదటగా వచ్చిన వికలాంగుల బృందానికి వైకాపా జిల్లా సమన్వయకర్త ఉషాశ్రీ చరణ్ మద్దతు ప్రకటించి వారితో కలిసి కలెక్టర్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా పలువురు వికలాంగులు స్పందన సమావేశం హాలునందు కలెక్టర్ వద్ద తమ గోడు విన్నవించుకున్నారు. కలెక్టర్ టీఎస్ చేతన్ వికలాంగుల వద్దకు వచ్చి వారి ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. పెన్షన్ల సర్టిఫికెట్ల పరిశీలనలో భాగంగా నిజమైన వికలాంగుల పెన్షన్లను పెద్ద స్థాయిలో తొలగించారని, తమ పని కూడా చేసుకోలేని వికలాంగుల పెన్షన్లను తొలగించడం అన్యాయమని, వారి పెన్షన్లను పునరుద్ధరించాలని వైకాపా సమన్వయకర్త ఉషాశ్రీ చరణ్ వికలాంగులతో కలిసి కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. నిజమైన వికలాంగుల పెన్షన్లను తొలగించడం జరగదని, మరోసారి మీ ధృవీకరణ పత్రాలను పరిశీలించి న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం పలువురు వికలాంగులు స్పందన సమావేశం హాలు ఎదుట బైఠాయించి కాసేపు తమ నిరసన వ్యక్తం చేశారు. వైకాపా సమన్వయకర్త ఉషాశ్రీ చరణ్ వారితో కలిసి కలెక్టర్ కార్యాలయంలో ఆందోళనకు దిగారు. పోలీసులు పలుమార్లు ఆందోళన విరమించి ఇక్కడ నుంచే వెళ్లాలని సూచించిన వారు స్పందించకపోవడంతో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, జిల్లా వైద ఆరోగ్య శాఖ అధికారి ఫైరోజా బేగం, డిసిహెచ్ అధికారి వికలాంగుల వద్దకు వచ్చి మీ ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తామని, నిజమైన వికలాంగులకు న్యాయం చేస్తామని నచ్చజెప్పడంతో వారు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెంట వచ్చిన వికలాంగులు ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో కాసేపు ఆందోళన వాతావరణం నెలకొన్నది. సదరన్ క్యాంపులలో వైద్యులు వేలాది రూపాయలు లంచాలు తీసుకుంటూ అర్హులు కాని వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేయడంపై ఈ సమస్య నెలకొన్నదని పలువురు వికలాంగులు వైద్యుల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం మరొక వికలాంగుల సంఘం కలెక్టర్ కార్యాలయానికి వచ్చి అధికారులకు వినతిపత్రం అందజేశారు. వికలాంగుల పెన్షన్ కోల్పోయిన వారు సమిష్టిగా వచ్చి అధికారులకు తమ సమస్యను విన్నవించాల్సింది పోయి, రెండు వర్గాలుగా ఏర్పడి ఒక వర్గం ఒక పార్టీతో రావడంతో కాసేపు కలెక్టర్ కార్యాలయంలో గందరగోళం నెలకొన్నది. వికలాంగులు పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తారన్న సమాచారంతో పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. పుట్టపర్తి పట్టణంలోకి వచ్చే పలు ప్రాంతాలలో భారీ గేట్లను ఏర్పాటు చేసి వికలాంగులు కలెక్టర్ కార్యాలయం వద్దకు రాకుండా అడ్డగించారు.

# చలో ఎస్కే యూనివర్సిటీ విజయవంతం

## – నాలుగేళ్ల డిగ్రీ విద్యను రద్దు చేయాలి




అనంతపురం, మేజర్ న్యూస్ : ఛలో యస్. కె యూనివర్సిటీ లో భాగంగా ఆల్ ఇండియా డెమొక్రటిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ) ఆధ్వర్యంలో డిగ్రీలో నెలకొన్న సమస్యలపై యస్. కె. యూనివర్సిటీ విసి కు మెమోరాండం అందించడం జరిగింది. ఉన్నత విద్య డిగ్రీలో సంపూర్ణ సమగ్ర జ్ఞానాన్ని, ఉన్నత విద్య మౌలిక సూత్రాలను దెబ్బతీస్తున్న నాలుగు సంవత్సరాల డిగ్రీని రద్దు చేయాలని ఈరోజు అనంతపురంలో ఏఐడిఎస్ఓ ఆధ్వర్యంలో ఛలో యస్. కె యూనివర్సిటీ ఉద్యమాన్ని చేపట్టి యస్. కె. యూనివర్సిటీ విసికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మహేష్ ఈ హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డిగ్రీ సబ్జెక్టులను చదువుకోవడం ద్వారా లోతైన అవగాహన, పరిశోధనకు పూనుకోవాలి కానీ దీనికి విరుద్ధంగా జరుగుతోంది. పబ్లిక్ రంగంలో ఉన్న డిగ్రీ కాలేజీల విశ్వవిద్యాలయాల ఉనికిని ప్రశ్నార్థకంగా చేసే చర్యలు చాలా కాలం క్రితమే ప్రారంభించారు. ముఖ్యంగా ఖాళీగా ఉన్న ఫ్యాకల్టీ పోస్టులను దశాబ్దాలుగా భర్తీ చేయకుండా కాంట్రాక్టు, గెస్ట్ అధ్యాపకులతో నెట్టుకు రావడం జరుగుతోంది. సెమిస్టర్ పద్ధతి అనేది తరగతి బోధన సమయాన్ని హరించి విద్యా ప్రమాణాలను దిగజార్చింది. నాలుగు సంవత్సరాల డిగ్రీని ప్రవేశపెట్టిన తర్వాత అందులో ఇంటర్న్ షిప్, కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ ,సింగిల్ మేజర్ సబ్జెక్టుల విధానాల్ని అమలు ఫలితాన నేటి విద్యార్థులలో జ్ఞానం ఎడల ఆసక్తిని లేకుండా చేయడం, ఇంజనీరింగ్ కంప్యూటర్ మేనేజ్మెంట్ కోర్సుల ఎడల వాంఛనీయ వ్యామోహాన్ని పెంపొందిస్తుంది. అలాగే నేడు డిగ్రీ,పీజీ కోర్సులలో చేరే వారి సంఖ్య ప్రతి ఏట తగ్గుతుంది. నేడు సింగల్ మేజర్, మల్టీసిప్లినరీ, క్రెడిట్ కోర్సులు, కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్, ఇంటర్న్ షిప్, మార్పులు ప్రైవేట్ మరియు విదేశీ యూనివర్సిటీలకు అనుమతి మొదలైనది డిగ్రీ విద్యను నాశనం చేస్తున్నాయి. కేవలం కార్పొరేట్ విద్యకు ఉత్తమి ఇవ్వడానికి ఇలాంటి తప్పుడు సంస్కరణ ప్రవేశ పెట్టడం జరుగుతుంది. విద్యార్థులు అదనంగా ఒక సంవత్సరం సమయాన్ని కోల్పోవడమే కాక ఫీజుల భారాన్ని మోయవలసి ఉంటుంది. డిగ్రీ పీజీ కోర్సులలో మౌలిక– ప్రకృతి సామాజిక మానవ్య శాస్త్రాలను అధ్యయనం చేయడం తగ్గిపోతే భవిష్యత్తులో పాఠశాలలో కళాశాలలో యూనివర్సిటీలలో ఈ సబ్జెక్టులను బోధించి ఉపాధ్యాయులు ఏమాత్రం ఉండరు. ఇలాంటి పరిస్థితులలో విద్యార్థులు తక్షణమే ఉన్నత విద్య సూత్రాలను దెబ్బతీసే నాలుగేళ్ల డిగ్రీ కి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బి సురేష్, మహమ్మద్, మహేష్ బాబు, చరణ్ రాజ్, చరణ్ తేజ్, భవ్య, చంద్రిమా, రుద్రేశ్, లక్షణ, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఫీడర్లలో విద్యుత్ అంతరాయం : ఏఈ శివతేజ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ముదిగుబ్బ 33 కెవి ఫీడర్, మలక వేముల 33 కెవి ఫీడర్లో చేపట్టిన నవీకరణ, మర మ్మత్తులు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడ నున్నదని, విద్యుత్ వినియో గదారులు సహకరించాలని విద్యుత్ ఏఈ శివతేజ తెలిపారు.

మలక వేముల సబ్ స్టేషన్ పరిధిలో చేపట్టిన పనుల కారణంగా ముదిగుబ్బ 33 కెవి ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు సుమారు గంటసేపు విద్యుత్ సరఫరా నిలిపివే యడం జరుగు తుందని, అలాగే మలకవేముల 33 కెవి ఫీడర్లో చేపట్టిన ఆర్డిఎస్ఎస్ పనులు కారణంగా ఈ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు విద్యు త్ సరఫరాలో అవాంతరాలు ఏర్పడినట్లు ఆయన తెలిపారు. లబ్ధిదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా కోసం చేపట్టిన పనుల కారణంగా ఏర్పడ్డ చిన్న అవాంతరాన్ని గుర్తించి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## 50 ఏళ్ల 'నందమూరి నట' సింహం బాలయ్య

### – తెలుగు జాతికి గర్వ కారణం

### – ఏపీ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ హర్షం



చిలమత్తూరు, మేజర్ న్యూస్: తెలుగు జాతి ఆరాధ్య దైవమైన నంద మూరి తారక రామారావు కుమా రుడు, ప్రముఖ సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే 'పద్మ విభూ షణ్' నందమూరి బాలకృష్ణకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం లభించడం చారిత్రాత్మక సందర్భం అని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ ఓ ప్రకట నలో హర్షం వ్యక్తం చేశారు. తెలుగు చలనచిత్ర రంగంలో 1974 లో తాతమ్మకల సిని మాతో మొదలై 50 ఏళ్ల పాటు హీరోగా పౌరాణికం, జానపదం, ఫ్యాక్షన్ తదితర పాత్రలు పోషించి తిరు గులేని కథానాయ కుడిగా పేరు గాంచిన బాలయ్యను ప్రేక్షకులు తమ హృదయాల్లో దైవంగా ఆరాధిస్తున్నారని పేర్కొన్నారు. 50 ఏళ్ళుగా తెలుగు సినీ కళమతల్లి ముద్దు బిడ్డగా ఎన్నో "హీరో "చితమైన పాత్రలతో అలరిస్తున్న బాలయ్య పేరును ప్రతిష్టాత్మ కమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చేరుస్తు న్నట్లు సీఈఓ సంతోష్ శుక్లా బాలకృష్ణకు లేఖ పంపడం తెలుగు జాతికి గర్వకారణ మన్నారు. ఇటు రాజకీయంలో అటు సినీరంగములో తనదైనశైలిలో ప్రత్యక ముద్ర వేసుకున్నా రన్నారు.నా రాజకీయ గురువు, మార్గదర్శి అయిన బాలయ్య బాబు భవిష్యత్తులో సినీ, రాజకీయ, సామాజిక సేవా రంగాలలో మరెన్నో అత్యున్నతమైన శిఖరాలు అధిరోహిం చాలని ఆకాంక్షిస్తూ బాలకృష్ణకు బేకరీ గంగాధర్ మనసారా శుభాకాంక్షలు తెలిపారు. బాలయ్య స్ఫూర్తితో హిందూ పురం ప్రాంతంలో రాజకీయ, సామాజిక సేవా రంగాల్లో తన వంతు సేవలు అందిస్తానని గంగాధర్ పేర్కొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో పండగ జరుపుకోవాలి.. ఎస్సై గోపి



తనకల్లు, మేజర్ న్యూస్ : వినాయక చవితి సందర్భంగా మండ పాల ఏర్పాటుకు సోమవారం కమిటీ సభ్యులకు ఎస్సై గోపి సూచనలు, సలహాలు ఇచ్చారు. మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి తప్పనిసరిగా పోలీసుల అనుమ తులు తీసుకోవాలని ఎస్సై స్పష్టం చేశారు. చట్టం, శాంతి భద్ర తలకు భంగం కలగ కుండా ప్రతి కమిటీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మండపాల వద్ద మైక్ సిస్టమ్ వినియోగం, ర్యాలీలు, ఊరేగింపులు నిర్ణీత సమయాల్లోనే నిర్వ హించాలని ఆయన చెప్పారు. ట్రాఫిక్ కు ఇబ్బందులు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలని, మద్యం, గుట్కా వంటి నిషేధిత వస్తువులను ఉపయోగించకూడదని హెచ్చ రించారు. శుభ్రత, విద్యుత్, అగ్ని భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిం చాలని కమిటీ సభ్యు లకు సూచించారు.వినాయక మండపాల ద్వారా సామాజిక సౌహార్దం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్సై గోపి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామా నాయక్, విద్యుత్ సిబ్బంది, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రీ వెరిఫికేషన్ ఆపాలంటూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట వికలాంగుల ఆందోళన

తలుపుల, మేజర్ న్యూస్: అర్హులైన వికలాంగుల ధ్రువపత్రాలను పరి శీలించి పర్సంటేజీ విషయంలో సంబం ధించిన డాక్టర్లు తమ కు తీరని అన్యాయం చేశారంటూ సోమ వారం తలుపుల మండల పరిషత్ కార్యాలయం ఎదుట దివ్యాంగుల ఆందోళన చేపట్టారు. వీరికి మద్దతుగా సిపిఐ నాయకులు మద్దతు గా పాల్గొన్నారు. గతంలో మాదిరిగా వికలాత్వం సర్టిఫికెట్ ఉన్న ప్రతి ఒక్క వికలాంగుల అందరికీ పెన్షన్ రావాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల మండల నాయకులు సిపిఐ నాయకులు మాట్లా డుతూ గతంలో మాదిరిగానే ప్రతి ఒక్కరికి పెన్షన్ వచ్చేలా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ఉద్య మం ఉధృతం చేసి వికలాంగులకు రావా ల్సిన హక్కులు పోరాడతామని హెచ్చరించారు.



## విద్యారంగా సమస్యలపై ఎస్ఎఫ్ఐ సమర శంఖం..

### – జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా... – ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి..

### – ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ డిమాండ్





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం గడిచిన విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో మొద్దు నిద్ర పోతోంది. సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ సమర శంఖం పూరిస్తూ సోమవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, జిల్లా అధ్యక్షులు గిరి మాట్లాడుతూ.. యువ గళం పాదయాత్రలో విద్యాశాఖ మంత్రి లారా లోకేష్ తాము అధికారంలోకి వస్తే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయి 6,400 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు ఆ హామీ గురించి మంత్రి లోకేష్ మాట్లాడడమే మరిచిపోయారని ఎద్దేవా చేశారు. అనంతపురం జిల్లాలో దాదాపు 2000 మంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ చదువుతున్నారు. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు అనేక హాస్టల్ శిథిలావస్థకు చేరాయని వాటి గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అన్నారు. అలాగే వసతి గృహాల విద్యార్థులకు నెలకు మెస్ చార్జీలు 3000 చేయాలని, విద్యారంగానికి సంబంధించి అనేక సమస్యలను కూటమి ప్రభుత్వం జాప్యం చేయకుండా పరిష్కరించాలని పరమేష్ డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ని కలిసి నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, సూర్య ప్రకాష్, సహాయ కార్యదర్శి అరుణ్ రషీద్, నవీన్ యాదవ్ జిల్లా కమిటీ సభ్యులు సోము సాయి విజయ్ నాగభూషణ్ రాజేష్ ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ ధనుంజయ బాలాజీ మహేష్ సోము తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల్ని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం



హిందూపురం మేజర్ న్యూస్: –పాంచజన్య పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసే కార్యక్రమమును సోమవారం పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు , కరెస్పాండెంట్ డి ఎస్ నందకుమార్ ప్రారంభించారు. విద్యార్థులు వివిధ ఆకృతులతో 50 వినాయక విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు మాట్లాడుతూ తల్లిదండ్రులకు పుర ప్రజలకు అందజేస్తూ మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదాన్ని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. మన అందరి ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ పైనే ఆధారపడి ఉంది. మనదేశ సంస్కృతి సంప్రదాయాలు, ఆచారా వ్యవహారాలు ప్రకృతి సంపద పైనే ఆధారపడి ఉంది. శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతున్నాం మనం. వినాయక విగ్రహాలను మట్టితో కాకుండా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ , ప్రమాదకరమైన రసాయనిక పదార్థాల రంగులను కలిపి చేయడమే కాకుండా "నిమజ్జనం "పేరుతో చెరువులలో, నదులలో, కుంటలలో వేసి నీటి కాలుష్యం, వాయుకాలుష్యం చేసి జల, వృక్ష జాతులకు కొత్త వ్యాధులు సంక్రామింపజేస్తున్నారు. దయచేసి ఇకనుండి అయినా మట్టి వినాయకులను పూజించండని పత్రికా ముఖంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయిత్రి , పరిపాలన అధికారి భాస్కర్ , సూపరింటెంట్ విజయాంధ్ర, అసిస్టెంట్ ప్రధానోపాధ్యాయులు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమంను జయప్రదమొనరించిన్నారు.

### ఎంఎస్ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో

## వినాయక చవితికి లక్ష రూపాయల విరాళం



అనంతపురం, మేజర్ న్యూస్: ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో రుద్రంపేట పంచాయతీ పరిధిలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఒక్కో మండపానికి లక్ష రూపాయల విరాళం అందించినట్లు ఎమ్ ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సాదిక్ వలి, ఎంపీటీసీ మహబూబ్ బి తెలిపారు. ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వహకులకు వాటి నగదును సోమవారం అందజేశారు. రుద్రంపేట పంచాయతీ పరిధిలో ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు మరియు వైఎస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సాదిక్ వలి గారు వినాయక చవితి శుభాకాంక్షలు ముందుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మరియు జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రాం రెడ్డి కి రుద్రంపేట ప్రజలకు ప్రజాప్రతినిధులకు అధికారులకు అనధికారులకు వినాయక చవితి శుభాకాంక్షలు ఎమ్మె ఎస్ సేవా సంస్థ , కమిటీ రుద్రంపేట పంచాయతీలో ప్రతి సంవత్సరము ఇలాగే ఈరోజు విగ్రహాలకు మరియు అన్నదాన కార్యక్రమమునకు విరాళములు అందజేయడం జరిగినది ఒక్కొక్క విగ్రహానికి, 10,000/-, 5,000/- 2,500/-. బ్యాంకు చెక్కులు విగ్రహ కమిటీ వారికి దాదాపు 1,00,000/-అక్షరాల లక్ష రూపాయలు అందజేయడం జరిగినది ఈ మంచి కార్యక్రమంలో ఎంపిటిసి మహబూబ్ బీ, ఎంఎస్ఎస్ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు

## సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: సిపిఐ భారతదేశ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి పై ఓ డి సి మండల సిపిఐ పార్టీ శ్రద్ధాంజలి ఘటిస్తూ.. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి ఎంపీగా, పార్టీ కార్య దర్శిగా రెండుసార్లు సేవలందించి, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం తమ పోరాటంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఎన లేనిలేని సేవలు చేసినట్లు తెలిపారు. ఆయన సేవలు యావత్ భారతదే శానికి తీరని లోటు అని, సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటుగా భావిస్తున్నట్లు సిపిఐ సిపి సీనియర్ నాయకులు పూల శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి చలపతి నాయుడు, సహాయ కార్యదర్శిలు రవి కుమార్ నాయుడు, సుధాకర్, మహిళా సమైక్య నాయకురాలు రత్న బాయ్, లక్ష్మీదేవి, సుధాకర్, ఎల్లప్ప, సింగన్న తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చొరవ చూపండి

### – కమిషనర్‌కు ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి నెలకొన్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకో వాలని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ బాలస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 3న సిడిఎంఏ వడ్డేశ్వరం శాలరీ ప్యాకేజ్ అకౌంట్లు ఓపెన్ చేయాలని సర్క్యులర్ జారీ చేసినప్పటికీ అనంతపురం మున్సిపాలిటీలో ఇప్పటివరకు అమలు కాలేదని, పెద్దాపురంలో ఇప్పటికే ప్రారంభించారని కమిషనర్ కు వివరించారు. 2010 సంవత్సరం కంటే ముందు పీఎఫ్ కాంట్రిబ్యూషన్ జరగకపోవడంతో ఒక్కో కార్మికుడు సగటున రెండు లక్షల రూపాయలు నష్టపోతున్నారని, ఈ పెండింగ్ మొత్తాన్ని వెంటనే ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తూనే మరణించిన 15–20 మంది కార్మికుల కుటుంబాలకు కంపెన్సేషన్ గ్రౌండ్స్ కింద ఉద్యోగాలు కల్పించాలని కోరారు. సమస్యలపై స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి వెంటనే మార్గదర్శకాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సి. తిరుపాల్, అధ్యక్షులు ఎం. అజయ్ బాబు, ఉపాధ్యక్షులు కేఆర్ సురేష్ బాబు, ట్రెజరర్ ఎం. ఓబులేసు, సహాయక కార్యదర్శి వెంకట నరసయ్య పాల్గొన్నారు.

## కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా చేపట్టే అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నిలిపివేయాలి

### –సిపిఐ రాష్ట్ర మహాసభలో తీర్మానం ప్రవేశపెట్టిన జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా చేపట్టే అప్పర భద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నిలిపివేయ డంతో పాటు తుంగభద్ర ఎగువ కాలువ ఆధునికరణ పనులు వెంటనే చేపట్టేంద ుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం చొరవ చూపాలని సిపిఐ రాష్ట్ర మహాసభలో అనంతపురం జిల్లా సిపిఐ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి తీర్మానము ప్రవేశ పెట్టారు. హంద్రీనీవా సుజల ప్రవంతి కాలువ వెడల్పు చేసి చివరి ఆయకట్టు వరకు నీరు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మహాసభలలో డిమాండు చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా బాహాటంగా పేద, బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలైన పట్టణల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలలో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని తీర్మానము ప్రవేశ పెట్టారు. జిల్లాలో గత మూడు సంవత్సరాల్లో పేదల పక్షాన రైతు ఉద్యమం కార్మిక, వ్యవసాయ కూలీ ఉద్యమం, పెంచిన ధరలు తగ్గించాలని,విద్యుత్ చార్జీలు తగ్గించాలని, రైతు పండించిన పంటకు గిట్టని బాటు ధర తదితర కార్యక్రమాలను మహాసభలో కులంకుశంగా తెలియజేశారు.

# బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమం



మడకశిర, మేజర్ న్యూస్: వైయస్సార్సీపి అధ్యక్షులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోని ఏవి ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద సోమవారం నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం పార్లమెంట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి, రాష్ట్ర ఆక్టివిటీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జీను మహేష్,,రాష్ట్ర మహిళా కార్యదర్శి మధుమతి రెడ్డి, రాష్ట్ర మహిళ జనరల్ సెక్రెటరీ భారతీ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సాయి లీల సాయి, రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి లింగారెడ్డి, రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సుధీర్ రెడ్డి , జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,, మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం విజయవంతం కావడంతో అదేవిధంగా పంచాయతీ కమిటీలలో అధ్యక్షులను ఎన్నుకోబడి 45 రోజులు పూర్తి అయినా సందర్భంగా కార్యకర్తలు, నాయకుల ప్రతి ఒక్కరూ కృషితో ఇంత దిగ్విజయంగా పూర్తి కావడం చాలా సంతోషకరంగా ఉందని వారు తెలిపారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీ అధ్యక్షులు, కమిటీ సభ్యుల సమన్వయంతో వారికి నాయకులు దిశా నిర్దేశం చేశారు.అనంతరం హిందూపురం పార్లమెంట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, వైస్సార్సీపీ సభ్యత్వ నమోదు చెసి పార్టీ కార్యకర్తలు కోసం ప్రమాదవ శాత్తు మరణిస్తే కార్యకర్తలకు ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చర్యలు చేపట్టి కార్యకర్తలకు అండగా నిలిచే విధంగా పార్టీ అధిష్టానం దృష్టికి తెసుకెళ్తానని రమేష్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం నాయకులకు కమిటీ సభ్యులకు వారు పార్టీ భవిష్యత్ కార్యాచరణ పై పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిగా అనుబంధ విభాగాల అధ్యక్షులు రంగే గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఆలుకూరు కాంతరాజు,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, జిల్లా కార్యదర్శి మాజీ జెడ్పిటిసి జిబి శివకుమార్, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, 5 మండలాల కన్వీనర్లు, రామిరెడ్డి, త్రిలోక్ నాథ్, ఎంజేరే గౌడ్, నరసింహారెడ్డి, ఎంపీపీలు కవితా సత్యనారాయణ, ఈరన్న,మడకశిర నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు నరసింహ, పబ్లిక్ సిటీవింగ్ అధ్యక్షులు సికిందర్, ఇంటలెక్చుల్ ఫారం అధ్యక్షులు శివానంద్, సుధాకర్, మాజీ కార్పొరేషన్ వక్కలిగా డైరెక్టర్ నాగరాజు గౌడ్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జై పద్మ హనుమంతు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తనయుడు జయరాజ్, సీనియర్ నాయకులు మాజీ జెసిఎస్ కన్వీనర్ నాగేంద్ర, రాప్తాడు నరేష్, మహిళా నాయకురాలు అంజలి, సర్పంచులు మందలపల్లి అశ్వత్థ, కదిరేపల్లి మూర్తి, మెలవాయి రంగనాథ్, గౌడనహల్లి హనుమంతరాయప్ప, హారే సముద్రం సర్పంచ్ కరియన్న, అనంతపురం తిమ్మారెడ్డి, సీనియర్ నాయకులు జిల్లేడు గుంట మంజునాథ్, టీడీపల్లి రంగనాథ్, రాణా ప్రతాప్ రెడ్డి, సురేష్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, నీలకంఠాపురం తిప్పేస్వామి, లక్ష్మీనారాయణ, పంచాయతీ అధ్యక్షులు మంజునాథ్, కిషోర్, చాంద్ బాషా, చిరంజీవి, రవికుమార్, దాసన్న, మల్లికార్జున, ఈరన్న, ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆర్డర్ పరిశీలించకుండా భూములు గిరిజనులవని చెప్పడం సమంజసమేనా.?



పుట్టపర్తి. మేజర్ న్యూస్: నల్లమడ మండలంలోని బడవాండ్లపల్లి, అరవాండ్లపల్లి తాండ సమీపంలో కల భూములు గిరిజనులకు సంబంధించినవని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పేర్కొనడం సమంజసం కాదని రైతులు రవీంద్రారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి, గంగిరెడ్డి, లక్ష్మీ దేవమ్మ, కాంతమ్మ తదితరులు పేర్కొన్నారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రైతులు జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు ఈశ్వర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, బాబిరెడ్డి తదితరులు మాట్లాడుతూ నల్లమాడ మండల పరిధిలోని పాలం బడవాండ్లపల్లి, అరవాండ్లపల్లి తండాలో ఉన్న సర్వేనెంబర్ 589 నుంచి 1038 వరకు ఉన్న 170 ఎకరాల్లో మూడవ భాగం తమకు రావాల్సి ఉందన్నారు. గతంలో ఈ భూములకు ఎర్రప్ప అలియాస్ ఎర్రపరెడ్డి, గొర్ల గంగిరెడ్డి, ఆవుల గంగిరెడ్డి వారసులని, ఇందులో ఎర్రప్ప, ఆవుల గంగిరెడ్డి ఇరువురు కలిసి గొర్ల గంగిరెడ్డి భాగాన్ని సైతం 1965 లో అమ్మి వేశారన్నారు. ఈ విషయంపై గొర్ల గంగిరెడ్డి కుమార్తెను నాగమ్మ, గంగులమ్మ కోర్టుకు వెళ్లగా 2012లో కోర్టు వీరికే తీర్పు ఇచ్చిందన్నారు. దీనికి సంబంధించి తమ పేరిట పాత్ర పుస్తకాలు ఇవ్వాలని గత ఐదు సంవత్సరాల నుంచి తహసిల్దార్, ఆర్డిఓ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న న్యాయం జరగలేదన్నారు. కొద్దిరోజుల క్రితం పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ భూముల పరిశీలనకు వచ్చి ఈ భూములు గిరిజనులకు చెందినవని, గిరిజనుల పక్షాన మాట్లాడడం దారుణం అన్నారు. తమ పేరిట వచ్చిన కోర్టు ఆర్డర్ కాపీలను చూడకనే భూములు గిరిజనులవి అనడం న్యాయం కాదన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తమకు న్యాయం జరిగేలా చూడాలని రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. తమ భూములకు సంబంధించిన పత్రాలను కలెక్టర్ కు అందజేశారు. అనంతరం పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.

## అదుపుతప్పి బోల్తా పడిన ఆటో.. మహిళ మృతి

### – పలువురు కూలీలకు తీవ్ర గాయాలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : జీవన పోరాటంలో భాగంగా కూలి పనుల కోసం పరాయి గ్రామా లకు వెళ్లి పొట్ట నింపు కోవడం ఆ కుటుంబ పరిస్థితి. అందులో భాగంగానే సోమ వారం మండల కేంద్రా నికి సమీపంలో ఉన్న కూటాలపల్లి తండాకి చెందిన పలువురు కూలీలు ఉదయాన్నే ఆటోలో కూలి పనులకు వెళుతూ.. ఆటో అదుపు తప్పిబోల్తా పడిన ఘటనలో ముత్యాలమ్మ (41) అనే మహిళ కూలి మృతి చెందడం జరిగింది. అదే ఆటోలో ఉన్న కొంతమందికి తీవ్ర గాయాలై కాగా.. ఆస్పత్రిలో చికిత్సల కై తరలించారు. వివరాల్లోకి వెళితే... నల్లమాడ మండలం కుటాలపల్లి తాండ గ్రామానికి చెందిన పలువురు కూలీలు ప్రతి రోజు కుటాలపల్లి తండా నుంచి సత్య సాయి జిల్లా కేంద్రానికి కూలిపనుల నిమిత్తం తరలి వెళ్లేవారు. అందులో భాగంగానే సోమవారం ఉదయం గ్రామం నుంచి బయ లుదేరి వెళ్లడం జరిగింది అన్నారు. ఈ క్రమంలోనే కంబాలపర్తి సమీపానికి కొంత దూరంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడడం తో ముత్యాలమ్మ అనే మహిళ అక్కడ కక్కడనే మృతి చెందిందని పోలీ సులు ఫిర్యాదు చేశారు. ఆ సంఘటనలు గాయపడిన క్షత గాత్రులను హుటా హుటిన నల్లమాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు నిర్వహించి, కొంత మందికి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మృతి చెందిన మహిళ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. పంచ నామ నిర్వహించి కుటుంబ సభ్యులకు మృత దేహాన్ని అప్పగిం చారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సత్య నారాయణ తెలిపారు.



## పారిశుధ్య కార్మికులుగా పనిచేసి మరణించిన, రిటైర్డ్ అయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి : సిఐటియు

### - మున్సిపల్ కమిషనర్‌కు వినతి

కదిరి, మేజర్ న్యూస్: మున్సిపల్ వర్కర్స్ , ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అను బంధం) సోమవారం మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ కు వచ్చిన పత్రం అందజేశారు. మహి ళా కార్మికులకు 20 రోజులు క్యాజువల్ లీవ్స్ మంజూరు చేయాలని ప్రభుత్వం 2023లో జీ.వో. నెం. 39ను జారీ చేయడం జరిగిందన్నారు. కదిరి మునిసిపాలిటీలో జీ.వో.నెం. 39ను అమలు చేసి 15 రోజులు క్యాజువల్ లీవ్తో పాటు అదనంగా 5 రోజులు మహిళా కార్మికులకు ఈ యొక్కజీ.వో.తో 20 రోజులు లీవ్స్ మం జూరు చేయాలని కోరారు. అదేవిధంగా మునిసిపల్ కార్మికులు మరణించిన వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం కల్పిం చాలని కోరారు. కానీ గత 4 సంవత్సరాల నుండి ఒక్క కార్మి కునికి, కార్మికరాలుకు కూడా ఉద్యోగం రాలేదు. అదేవిధంగా 60 సంవత్సరాలు పైబడినాయని 11 మంది కార్మికులను రిటైర్మెంట్ పేరుతో విధుల నుండి తొలగిం చారన్నారు. వారి వారసులకైనా ఈ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు న్నాము. పారిశుధ్య పనులు చేసే దళితు లమైన మాపైన జాలి చూపి వెంటనే ఈ యొక్క ఉద్యోగాల కల్పన చేయాలని కమీషనర్ కి విన్న వించారు. అలాగే మున్సిపల్ కార్మికు లకు పనిముట్లు ఇవ్వాలని, మరణిం చిన కార్మికుల కుటుం బాలకు ఎక్స్గ్రేషియా, పింఛన్ సదుపాయం కల్పించాలన్నారు. మాస్కులు, సబ్బులు, చెప్పులు, గ్లోజులు, బట్టలు కార్మికులకు ఇవ్వాలని కోరుతు న్నాము. పట్టణ జనాభాకు అను గుణంగా కార్మికుల సంఖ్య పెంచాల న్నారు. అడిషనల్ వర్కర్లను 50 మందిని విధులలోకి తీసు కోవాలని కోరుతు న్నాము. ఈ కార్య క్రమంలో మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ కదిరి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జనార్దన్, తిరుపాల్, కోశాధికారి బాలకృష్ణ , సిఐటియు నాయ కులు బాబ్ జాన్, రామ్మోహన్, మున్సి పల్ కార్మికులు నరసింహామూర్తి, రమణ, లక్ష్మన్న, శ్రీనివాసులు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా నూతన రైతు సేవా కేంద్రాలు




ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రైతాంగానికి అవస రమైన సేవలు సలహాలు, స్థానికంగా అందించాలన్న ఆలోచనతో గత ప్రభుత్వం లక్షలాది రూపాయలు వ్యయం చేసి పూర్తిచే సిన రైతు భరోసా ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలు నిరుపయోగంగా పడి ఉన్నాయి. గత వైకాపా ప్రభుత్వం మండల రైతాంగ అవసరాల నిమిత్తం ఒక్కొక్కటి 35 లక్ష రూపాయల కు పైగా ఖర్చు చేసి మండల వ్యాప్తంగా 19 రైతు భరోసా కేంద్రాలను నిర్మించడం జరిగింది. సంబంధిత కాంట్రాక్టర్లకు బిల్లులు పెండి పెండింగ్, సాంకేతిక కారణాలు, అర కోర సౌకర్యాల ఏర్పాటులో జాప్యం తదితర కారణాల వలన 19 కేంద్రాలలో ముది గుబ్బ -2, నాలుగు రైతు భరోసా కేంద్రాలు, రామస్వామి తండా, కొడవాండ్లపల్లి, గుడ్డం పల్లితండా, ఏబి పల్లి తండా, గాండ్లవారిపల్లి కేంద్రాలలో నిర్మించిన రైతు సేవా కేంద్రాలు నేటికీ మండల వ్యవ సాయ శాఖకు అప్పగిం చకపోవడంతో నిరుపయోగంగా అవి పడి ఉన్నాయి. కోట్లాది రూపాయలు ప్రజాధనం వెచ్చించి నిర్మించిన రైతు సేవా కేంద్రాలను వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రైతాంగ అవస రాలను గుర్తించి కూటమి ప్రభుత్వం భవనాలను స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలు తీర్చేలా వినియోగించాల్సిన అవసరం ఉందని రైతులు తెలిపారు .

## ఆంజనేయస్వామి ఆలయ హుండీ లెక్కింపు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దిన్నే శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం యందు ఆలయ ఈవో మురళీకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం హుండీ లెక్కింపు నిర్వహిం చారు. శ్రావణమాసంలో స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు కానుకల రూపంలో వేసిన మొత్తాన్ని లెక్కింపు చేపట్టగా 6, 64,803 రూపాయలు వచ్చిందని, ఈ మొత్తాన్ని బ్యాంకులో జమ చేయనున్నట్లు ఆలయ ఈవో మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తనిఖీ అధికారి ప్రసాద్, అర్చకులు నాగరాజు, ఆంజనేయ దాస్, సంజీవ్, రెడ్డప్ప, జగదీష్, అరవింద్, సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల పింఛన్లను యథావిధిగా ఇవ్వాల్సిందే

### - రీ వెరిఫికేషన్ నిలుపుదల చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తాం

### - జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో వీహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ. పెద్దన్న

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల హామీ మేరకు దివ్యాంగుల పింఛన్లను యథావిధిగా కొనసాగించాలని... రీ వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగుల పింఛన్లను తొలగిస్తే.. కూటమి ప్రభుత్వానికి దివ్యాంగుల సత్తా ఏంటో చూపిస్తామని వికలాంగుల హక్కుల పోరాట సమితి ( విహెచ్పిఎస్) రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ పెద్దన్న హెచ్చరించారు. దివ్యాంగుల పింఛన్ల తొలగింపు పై విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం తలపెట్టిన జిల్లా కలెక్టరేట్ ముట్టడికి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున దివ్యాంగులు తరలివచ్చారు. ఈ సందర్భంగా దివ్యాంగులు కలెక్టరేట్ వద్ద రోడ్డుపై బైఠాయించి.... ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ముట్టడి విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు జానకి రామయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. ఓ.పెద్దన్న పాల్గొని మాట్లాడారు. గత 20 సంవత్సరాల కాలం నుండి వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలతో ప్రభుత లపై ఒత్తిడి తెచ్చి పెన్షన్ పెంపు సాధించుకోవడం జరిగిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రీ వెరిఫికేషన్ పేరుతో వికలాంగుల పెన్షన్లు తీసివేయడం సమంజసం కాదన్నారు. వికలాంగుల పింఛన్ల సొమ్ము పైనే వారి కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, ఇప్పుడు తొలగిస్తే ఆ కుటుంబానికి ఆసరా లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూటమి ప్రభుత్వానికి దివ్యాంగుల ఉసురు తప్పదని హెచ్చరించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా



ఉపాధ్యక్షులు ,బ్రహ్మసముద్రం తిప్పేస్వామి, విహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు రంగనాథ్ ,విహెచ్పిఎస్ మహిళ అధ్యక్షురాలు జయమ్మ ,ఎంఆర్పిఎస్ మహిళ అధ్యక్షురాలు జగ్గల స్వతంత్రకుమారి ,విహెచ్ ఫేస్ మహిళ నాయకురాలు పద్మ, ఈశ్వరమ్మ, పార్వతి, నారాయణమ్మ, రమాదేవి, ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు డాక్టర్ సామ్రాట్ మధు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్, యువసేన జిల్లా అధ్యక్షులు బాణాసి శీను, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, ఉపాధ్యక్షులు మారెప్ప, వీహెచ్పీఎస్ నాయకులు నాగభూషణం, శ్రీరాములు, ఎల్లప్ప ,సురప్ప , కూడేరు రాజు, కలగళ్ల ముత్యాలు, పరమేష్ ,సుంకన్న మణికంఠ, శ్రీనివాసులు, వికలాంగులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం

కదిరిటౌన్, మేజర్ న్యూస్ : నూతన జాతీయ విద్యా విధానం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా తయారయిందని, విద్యార్థుల సమ స్యలపై సోమవారం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు జి వి హెచ్ పి ఎస్ అధ్యక్షుడు రాంప్రసాద్ నాయక్ వినతి పత్రం అంద జేశారు. నూతన జాతీ య విద్యా విధానం వల్ల విద్య మొత్తం కేంద్రీకరణ, కాషా యీకరణ, ప్రైవే టీకరణ అవుతుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోని పూర్తిగా అమలు చేయనటు వంటి నూతన జాతీ య విద్యా విధానాన్ని మన రాష్ట్రంలో అమలు చేయడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలో అధికా రంలో కి వచ్చిన కూట మి ప్రభుత్వం అధికా రంలోకి రాకముందు విద్యారంగాన్ని సమూ లంగా మార్పులు చేస్తామని, చెప్పిన టువంటి ప్రభుత్వం, నేడు ఎటువంటి మార్పులు లేకుండా గత ప్రభుత్వం చేసిన విధానాల్ని కుటమి ప్రభుత్వం అమలు చేస్తుందని విమ ర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి రూ. 6400 కోట్ల రూపా యలని రాష్ట్ర ప్రభు త్వం విడుదల చేయడం లేదన్నారు. దీనివల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యా సంస్థల్లో చదువుకున్న వారికి ఫీజు రియం బర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం వేయక, విద్యార్థులను పరీక్షలు రాయినివ్వకుండా, విద్యార్థులు సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యా సంస్థలు విద్యార్థులను ఇబ్బందులకు



గురిచేస్తున్నాయి. గత ప్రభుత్వం చేసిన పద్ధతుల్ని ఈ ప్రభు త్వం అమలు చేస్తుం దని విమర్శించారు. కూటమి ప్రభుత్వ అధికారులోకీ వస్తే సంక్షేమ హాస్టల్లో మెరుగైన వసతులు కల్పిస్తామని చెప్పిన టువంటి ఈ ప్రభుత్వం ఈ రోజు సంక్షేమ హాస్టల్లో కూలిపోవ దానికి సిద్ధంగా ఉన్నాయని, శాశ్వత భవనాలు లేక అద్దె భవనాల్లో ఉంటూ అరకోర సౌకర్యాలతో విద్యార్థులు బిక్కు బిక్కుమంటూ ఉంటున్నారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు 3000 రూపాయలకు పెంచా లని, విద్యార్థులకు ఇచ్చే కాస్మో టిక్ చార్జీలు ప్రతి నెలా ఇవ్వాలని కోరారు.

# విద్యార్థుల స్వేచ్ఛకు భంగం కలిగించే జీవోను రద్దు చేయాలి

కొత్తచెరువు, మేజర్ న్యూస్ : విద్యార్థుల స్వేచ్ఛకు భంగం కలిగించి జీవన వెంటనే రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డి.ఆర్.ఓ కు వినతి పత్రం సమ ర్పించారు. విద్యార్థు లను స్వేచ్ఛగా ఉండ కూడదని ఉద్దేశంతో ఖైదీల మార్చాలని చూస్తే ఉద్యమిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్య సంస్థలలోకి ఎందుకు ఎవరిని రాకుండా జి.ఓ ను విడుదల చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ.ఐ. ఎస్. పి రాష్ట్ర ఉపా ధ్యక్షుడు నరసింహ, ఈ.ఐ.ఎస్.బి జిల్లా కార్యదర్శి పోతు లయ్య, పి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్ర, యు.ఎస్. ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి పవన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థుల స్వేచ్ఛను హరిస్తూ విద్యార్థుల గొంతును నొక్కే ప్రయత్నం చేస్తూ ఒక నల్ల జీవోను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాల లోనూ, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో జరుగుతున్నటువంటి అవినీతి అక్రమాలు బయటపడకుండా కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తూ విద్యా ర్థులకు మౌలిక వస తులు రాకుంటే విద్యా ర్థులు ప్రశ్నించకుండా ఈ చీకటి జీవోను ముందు పెట్టి విద్యా ర్థుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ఈ జి.ఓ ద్వారా విద్య సంస్థ లలో చదివే పిల్లలు కనీసం




వారి తల్లిదం డ్రుల ను కలవడానికి కూడా వీలు లేకుండా అనేక ఆంక్షలతో కూ డిన జీవోను విడుదల చేసింది. కావున ఈ విద్య వ్యతిరేక జీవోను వెంటనే రద్దు చేయా లని ఐక్య విద్యార్థి సంఘాలలో ఆధ్వ ర్యంలో కోరుతు న్నాము. అదేవిధంగా ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల స్వేచ్ఛకు భంగం కలిగించే జీవో ను వెంటనే రద్దు చేయా లని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేని పక్షంలో భవిష్య త్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.



## మొక్కజొన్న పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

హిందూపురం మేజర్ న్యూస్:-స్థానిక పట్టణ ప్రాంతం లో మొతుక పల్లి గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి ఆర్.సురేంద్ర నాయక్ ఆధ్వర్యంలో సోమవారం పుట్టపర్తి ఏరువాక కేంద్రం , శాస్త్రవేత్త రామసుబ్బయ్య , జిల్లా వనరుల కేంద్రం చైతన్య సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య పాల్గొని మొక్కజొన్న పంటలను పరిశీలించి వాటిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు తెలియచేయడం జరిగింది. ముఖ్యంగా ఎరువులను కావలసిన మోతాదు కన్నా ఎక్కువ వాడుతున్నారని ఎకరానికి 4 బస్తాలు యూరియా 1 బస్తా సూపర్ 1 బస్తా పొటాష్ ఎరువులను వాడాలని , కానీ ఎక్కువ మోతాదులో వాడుతున్నారని వాటివల్ల పంట సాగు ఖర్చులు పెరిగి పర్యావరణం హాని జరుగుతుందని కావున కలుపులు తీసిన తర్వాత 25 రోజుల పంట కాలంలో నానో యూరియా 5 , ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు ఒక ఎకరానికి రెండు కలిపి పిచికారీ చేయాలనీ రైతులకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు మోహన్,రాజేష్ రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం



అమడగూరు, మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని రాగిమేకల చలపతి, అంజినమ్మ కుమా రుడు హరినాథ్ పట్టుదలతో కష్టపడి తన భవిషత్తు ను నిలబెట్టు కోవాలని ధ్యేయంతో కుటుంబ బాధ్యత మోస్తూ, మరో వైపు తన లక్ష్య సాధన కోసం కష్టపడి డీఎస్సీ నందు జోనల్ వ్యాప్తంగా పి.జి. టీ మొదటి ర్యాంక్, టి.జి. టి జోనల్ ర్యాంక్ 12వ ర్యాంక్ తో, స్కూల్ అసిస్టెంట్ జిల్లా వ్యాప్తంగా 17 వ ర్యాంక్ తో మొత్తం మూడు ఉద్యోగాలకు అర్హత సాధిం చాడు. తమ బిడ్డకు ఉద్యోగం వచ్చినందుకు తల్లిదండ్రులు, విద్య నేర్పిన గురువులు, తన తోటి స్నేహితులు, సలహా దారులు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లా డుతూ యువత బాగా చదివి తమ గ్రామానికి విద్య చెప్పిన గురువు లకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని,వారి నమ్మ కాన్ని వమ్ము చేయకుండా వారి ఆశయాలు నిలబెట్టా లని నేను అందరికి తెలియ చేస్తున్నాని నా వ్యక్తిగత జీవి తంలో నేను ఈ ఉన్నత స్థానానికి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపాడు.

## సిజి ప్రాజెక్ట్ గురుకుల పాఠశాలలోనే కళాశాల ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు వినతి వినతి

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సిజి ప్రాజెక్ట్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు అదనంగా మంజూరై న కళాశాలను కదిరిలో అద్దె భవనంలో నిర్వహించడం సరైంది కాద ని, వాటిని వెంటనే తనకల్లు మండలం సిజి ప్రాజెక్టు నందు నిర్వహించాలని కదిరి ఆర్డిఓ ఎన్విఎస్ శర్మ కు సోమవారం జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వినతి పత్రం అందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యాలను పక్కన పెట్టి, కేవలం ఆధ్యాపకుల సౌలభ్యం కోసం కళాశాలను కదిరికి మార్చారని తనకల్లు మండలం లోనే అన్ని వసతులు కలిగిన భవనాలు, సౌకర్యాలు అందుబా టులో ఉన్నప్పటికీ వాటిని వదిలేసి కదిరి లో అద్దె భవనాల్లో కళాశాలను నిర్వ హించడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆట లాడుతున్నారన్నారు. అంతేకాకుండా మండల కేంద్రంలో గల ఎస్సీ, బీసీ బాలురు, బాలికల 3 హాస్టళ్లు నిర్లక్ష్యం పాలవుతు న్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో విజిలెన్స్ అండ్ మాం టింగ్ కమిటీ డివిజన్ సభ్యులు రాంప్రసాద్ నాయక్ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా జనరల్ సెక్రెటరీ కోడికొండ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## కనకనపల్లిలో మారమ్మ, గౌర చంద్రమారమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన



అమరాపురం మేజర్ న్యూస్ ఆగస్టు 25: మండల పరిధిలోని కనకనపల్లి గ్రామంలో శ్రీమాత మారమ్మ , గౌరచంద్ర మారమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నూతనంగా కనకనపల్లిలో పాటు దీన్నేగుడి వద్ద నూతనంగా నిర్మించిన దేవాలయాల్లో సోమవారం ఘనంగా ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. పురోహితులు చేతుల మీదుగా హెూమం మరియు అమ్మవార్లకు విశేష పూజ కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి విశేష పూజ లో పాల్గొని పాత్రులైనారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మంజు తారక్, డీలర్ తిప్పేస్వామి, రామకృష్ణ, గొంచికార చెన్నారెడ్డి, కేసి ఈర నాగప్ప, సీఎన్ ఉరనాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణాలపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు ఫిర్యాదు

అమడగూరు, మేజర్ న్యూస్: నేటి ఆధునిక సాంకేతిక కాలంలో కూడా కులవివక్ష చూపుతూ అగ్రవర్ణాల వారు ఎస్సీలపై చిన్నచూపు చూస్తూ వారిపై దాడు లకు పాల్పడడం జరుగుతోంది. అగ్రవర్ణాల వారితో తమకు ప్రాణ భయం ఉందని సోమవారం నిలువు రాతిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన పిచ్చిలి రాజేంద్ర ప్రసాద్, పిచ్చిలి గోవిందు కుటుంబాలు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. మండలంలోని నిలువురాతి పల్లి ఎస్సీ (మాల) కాలనీకి చెందిన రెండు కుటుం బాలు వారు ఉన్నారు. గ్రామానికి చెందిన కమ్మల భాస్కర్, కమల సతీష్ లు పురోహితులతో కలిసి ఎస్సీ కుటుంబాల వద్దకు వచ్చి మీరు కూడా గ్రామంలోని రామాలయం ఆలయంలోకి వచ్చి పూజలు చేసుకో వచ్చని తెలిపినట్లు పేర్కొన్నారు. మరుసటి రోజు ఇరువురు అన్నదమ్ముల కుటుంబ సభ్యులతో కలిసి గుడిలోకి వెళ్లి పూజ చేసుకుని వచ్చినట్లు తెలిపారు. అయితే ఈనెల 21న రామ గోవిందు కుమారుడు రాజేంద్రప్రసాద్ మహమ్మదాబాద్ నుండి సొంత పనులు ముగించుకొని నిలువురాతి పల్లి కి వస్తుండగా మార్గమధ్యంలో కమ్మల బాలకృష్ణ, బత్తని రాజేంద్ర ప్రసాద్, బాలకృష్ణ, రాజేంద్రప్రసాద్, పురుషోత్తం, సతీష్ లు మీ వాళ్లను గుడిలోకి ఎందుకు పంపించావు



అని భౌతికంగా దాడులు చేసినట్లు వారు తాసిల్దార్ తో వాపోయారు. మీకు దేవాల యానికి వచ్చే అనుమతి లేదు.. మీ పూర్వీకులే రాలేదు మీరు ఎందుకు వస్తున్నారు అంటూ బూతుల తిట్టినట్లు తెలిపారు. అప్పటినుండి తాము భయభ్రాంతులకు వారు గురి చేస్తున్నారని తాసిల్దార్ తో ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పై వారితో ప్రాణభయం ఉందని, కమ్మల జగదీష్ కు అగ్రవర్ణాల వారు ఫోన్ చేసి మీ అంతు చూస్తామంటూ బెదిరిస్తున్నట్లు వాపోయారు. అగ్రవర్ణాల వారితో తమకు ప్రాణభయం ఉందని తమకు రక్షణ కల్పించాలని తాసిల్దారును కోరారు.

## కొబ్బరి బొండం, గొడవల గండం

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఆయన ఐటీ ఉద్యోగి. అనంతపురం శారదా నగర్ లో నివాసం, వీధి పక్కన దుకాణంలో కొబ్బరి బొండం తాగాలనుకున్నాడు. ఒక దాంట్లో నీరు దండిగా లేవని రెండోది ఇమ్మన్నాడు. అందులోనూ బొటాబొటి నీరే ఉండడంతో తీవ్రం గా ఆగ్రహించాడు. చల్లని కొబ్బరి నీళ్లు తాగి , దుకాణం యజమాని తో తీవ్రస్థాయిలో గొడవపడ్డాడు. దుకాణదారు తో చిలికి చిలిపి గాలివానగా మారి, గొడవ పెద్దదై స్టేషన్ దాకా వెళ్లాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే. అనంతపురం నగరంలోని సాయి నగర్ లో నివాసముండే, ఐటీ ఉద్యోగి, రోడ్డు పక్కన ఉన్న బండిపై, కొబ్బరి బొండం తాగాడు. ఆ బోడం,లో నీళ్లు తక్కువగా ఉండడంతో, ఇంకో బొండం, కావాలని అడిగాడు, ఇంకో బొండం కూడా తాగి, నీళ్లు తక్కువగా ఉన్నా యని దుకాణం మహిళ తో గొడవ పెట్టుకున్నాడు. దుకాణ మహిళ కూడా తీవ్ర స్థాయిలో దూషించింది. ఐటీ ఉద్యోగి.




బొండంలో నీళ్లు తక్కువగా ఉండడమే కాకుండా బొండాం లు అమ్మే మహిళ, తీవ్ర స్థాయిలో దూషించడంతో, ఆ మహిళను తోసి వేశారు, ఆ మహిళ చేతికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఆ మహిళ తన బంధువులకు పురమాయించుకుని. ఐటి ఉద్యోగి పై గొడవకు దిగి, తీవ్ర స్థాయిలో కొట్టుకున్నారు. ఉద్యోగి బంధువులు, కొబ్బరి బొండాం మహిళ బంధువులు, ఇరుపక్షాల వారు గొడవపడి, పోలీస్ స్టేషన్కు పంచాయతీకి చేరారు, పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు.

# ఆర్డిటికీ ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ కోసం కృషి చేయండి

### - జిల్లా కలెక్టర్ కు ఎస్సీ, ఎస్టీ అఖిలపక్ష కమిటీ నాయకులకు వినతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంత పేద ప్రజల అభివృద్ధి ప్రదాత అయిన ఆర్ డి టి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం కృషి చేయాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను సోమవారం రెవెన్యూ భవన్లో జిల్లా ఎస్సీ ఎస్టీ అఖిలపక్ష కమిటీ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ఎస్సీ ,ఎస్టీ నిరుపేదలకు విద్య, వైద్య, గృహ, క్రీడా, పేద ప్రజల ఆర్థిక అభివృద్ధిలో ఆర్డిటి అందించిన సేవలు మరువలేనివని అని కొనియాడారు. అలాంటి సంస్థ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, ఆ సంస్థ పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే వచ్చే నల సెప్టెంబర్ 15న అనంతపురం టవర్ క్లాక్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు 10,000 మంది ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అఖిలపక్ష నాయకులు కలెక్టర్ కు



వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరగాలంటే ఆర్ డి టి సేవలు యధావిధిగా కొనసాగాలని కలెక్టర్ కు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అఖిలపక కమిటీ నాయకులు బి సి ఆర్ దాస్, యల్లన్న, అక్కులప్ప, చిన్న పెద్దన్న, ఉదయ్, సూరి, నగేష్, రామాంజి,శివ పాల్గొన్నారు.

## సింగాడి నాగమ్మకు నివాళిఅర్పించిన భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : హీరేహాళ్ మండల కేంద్రానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు సింగాడి జగదీష్ తల్లి సింగాడి నాగమ్మ ( 99) మృతి చెందిన విషయం విధితమే... సమాచారం అందుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్ర రెడ్డి, ఆయన అభిమానులు నాగమ్మకు పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులను ఓదార్చారు... కార్యక్రమంలో ఆయన అభిమానులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

### - 8 మంది అరెస్ట్, రూ. 32,350 స్వాధీనం

తాడిపత్రి, మేజర్ న్యూస్:పేకాట స్థావరంపై తాడిపత్రి రూరల్ పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. రూరల్ పరిధిలోని ఎల్లనూరు రోడ్డు పప్పుల బట్టి దగ్గర కంపచెట్లలో పేకాట స్థావరంపై సీఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో భాగంగా జూదం ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 32,350 నగదు,6 సెల్ ఫోన్లు,52 పేక ముక్కలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.